విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 10, ఫిబ్రవరి 2026




# డయల్ యువర్ సీఎండీకి విశేష స్పందన

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రారంభించిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 48 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఇందు లో ప్రధానంగా విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటులో ఇబ్బందులు, 8వ పేజీలో

# టౌన్ ప్లానింగ్ అలసత్వంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

## ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరు మారకపోతే చర్యలు తప్పవు -పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక




# చెత్త ఇవ్వండి.. సరుకులు పట్టుకెళ్లండి






## నర్సీపట్నం రూరల్ 'స్వచ్ఛ రథం' ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, ప్రభాతవార్త

ఇళ్లలో పోగైన చెత్తను కాల్వల్లో పారేయకుండా, తిరిగి అధికారులకు అప్పగిస్తే నిత్యావసర సరుకులు అంద జేసే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నర్సీపట్నం రూరల్ మండలానికి కేటాయించిన 'స్వచ్ఛ రథాన్ని' సోమవారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలను ప్రజలు ఇష్టారాజ్యంగా ఇంటి ముందున్న కాలువల్లో పారేయడం వల్ల అవి పూడుకుపోయి మురుగు నీరు రోడ్లపైకి వస్తోందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగానే స్వచ్ఛ రథాలను ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు 8వ పేజీలో

# కూటమితో అభివృద్ధి పరుగులు

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గాజువాక నియో జక వర్గంలో రూ.230 కోట్లతో అభివృద్ధి పను లు చేపట్టామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జీవీఎంసీ 71వ వార్డు శ్రీనగర్ హైవే జంక్షన్ నుంచి దుర్గా నగర్ వరకు రూ.2.25 కోట్లతో చేపట్టనున్న 8వ పేజీలో

# శెట్టిబలిజ కమ్యూనిటీ భవనం.. పునః ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

## ఎమ్మెల్యే చొరవతో రూ.ఏడు లక్షల వ్యయంతో ఆధునీకరణ చేసిన వేదాంత కంపెనీ




# వీఎంఆర్డీఏ పీజీఆర్ఎస్‌కు 11 అర్జీలు




# చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష




# కార్మిక బీమా ఆసుపత్రిలో మందుల కొరతపై ఆగ్రహం

## -ఎమ్మెల్యే గణబాబు పరిశీలన... సిపిఐ వినతిపత్రం




## చుట్టుముట్టిన దుర్వాసన.. గళమెత్తిన జనవాహిని!

9లో

## అఖిల భారత యాదవ మహాసభ ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్‌గా

# డా.తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలో ఘనంగా జరిగింది. జాతీయ కమిటీ ఆదేశాలు మేరకు రాష్ట్ర కమిటీని నియమించారు. ఇందులో భాగంగా 10 మందితో కూడిన స్టేట్ బాడీని ఐదు జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేశారు ఈ క్రమంలో ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్‌గా ఆరు జిల్లాలు బాధ్యతను డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ రావు యాదవ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ తుల్లి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు జస్టిస్ డాక్టర్ రవీంద్ర సింగ్ యాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నా మీద నమ్మకంతో అఖిలభారత యాదవ్ మహాసభ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సింక నారాయణరావు యాదవ్ కూడా కృతజ్ఞతలు 8వ పేజీలో

# గంటాను కలిసిన సింహాచలం ఈఓ




# పారిశుద్ధ్యం ఇంత ఘోరంగా ఉంటే రోగాలు రావా?

## నవోదయ విద్యాలయంలో పేరుకుపోయిన మురుగు పట్ల గంటా ఆగ్రహం




## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో

# అధికారులను నిలదీసిన లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు

## ప్రశ్నలకు సమాధానం చెప్పలేక చేతులెత్తేసిన మండల స్థాయి అధికారులు



అనకాపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ దొరబాబు అధికారులను తీవ్రంగా నిలదీయడం సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గత ఏడాది కాలంగా లంకవానిపాలెం గ్రామంలో చోటుచేసుకున్న అనేక సమస్యలపై సర్పంచ్ వరుసగా ప్రశ్నలు సంధించగా, వాటికి సరైన సమాధానాలు చెప్పలేక అధికారులు మౌనం 8వ పేజీలో

# టీటీడీ లడ్డుపై ఎన్‌డిడిబి రిపోర్టు బయట పెట్టాలి

## దోషులను శిక్షించవలసిందే -సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసా నంద సరస్వతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



టీటీడీ లడ్డు వ్యవహారంపై శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు అయోమయంగా ఉందని సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసా నంద సరస్వతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నగరంలో జరిగిన ఓ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి పై తప్పుడు ప్రచారాలు భక్తులకు క్షమించాలని ఆయన అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడాలని ఆయన కోరారు. ఈ వ్యవహారంపై సిట్ నివేదికలు ఉన్నాయని చెప్పుతున్న ప్రభుత్వం ఎన్‌డిడిబి ఇచ్చిన రిపోర్ట్ను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సాగు పరిషత్ తరపున టీటీడీకి లేక రాశామని చెప్పారు. లడ్డూలో రసాయనాలు కలిశాయని తెలిసిన తర్వాత కూడా బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం ఆలస్యం అవుతుందో తెలపాలని ఆయన ప్రశ్నించారు. గత పాలకులకు తెలియకుండానే ఈ చర్యలు జరిగాయా అని అడిగారు.

## నార్త్ జోన్ పీజీఆర్ఎస్‌లో ప్రజలు నుంచి వినతులు స్వీకరించి ఎమ్మెల్యే



మాధవధార, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

జీవీఎంసీ నార్త్ జోన్ పరిధిలో గల మాధవధార ఉడా కాలని నార్త్ జోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముతో కలిసి పాల్గొన్నారు. లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 11 వినతులను స్వీకరించారు.వీటిలో పెన్షన్ సమస్య, ఇళ్ల స్థలం, మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటు తదితర వాటిపై ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు పరిశీలించి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.పిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలన్నారు.జోన్ -5 సహాయ వైద్యాధికారి అప్పలనాయుడు,ఆర్ ఓ బాబురావు,ఏసీపీ తిరుపతి రావు,ఏపీడి పుణ్యవతి, సూపరిండెంట్ శ్రీనివాస్, పబ్లిక్ వర్క్ ఈఈ పద్మావతి పబ్లిక్ హెల్త్ అధికారులు, ఉన్నారు.

## వీబీజీ రామ్ జీ పథకంతో పేదలకు ఉపాధి కల్పన, ఆర్థిక భద్రత

### బీజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి

ఆనందపురం, ఫిబ్రవరి9, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న వీబీజీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు రైతులు, కూలీలు, పేద వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించబడుతుందని బీజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి చెప్పారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొట్నూరు కృష్ణారావు ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఆనందపురం మండలం వేములవలసలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చిగురుపాటి కుమార్ స్వామి మాట్లాడుతూ గతంలో అమలులో ఉన్న ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సంవత్సరానికి వంద పని దినాలు మాత్రమే ఉండగా, ప్రస్తుత ఈ పథకం ద్వారా పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందని స్పష్టం చేశారు. ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పథకం ప్రధానంగా ఉపాధి కల్పనకే పరిమితమై ఉండగా వీబీజీ రామ్ జీపథకం ద్వారా పని, ఆహార భద్రత, గ్రామీణ అభివృద్ధి అన్న మూడు లక్ష్యాలను ఒకేసారి సాధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దీని ద్వారా రైతు కుటుంబాల జీవన ప్రమాణం మెరుగుపడటంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో భారతీయ జనతా కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేసి ప్రతి గ్రామంలో రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి రైతు వరకు తీసుకెళ్లే బాధ్యత కిసాన్ మోర్చా కార్యకర్తలదేనని తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పార్టీని గ్రామస్థాయిలో విస్తరించేందుకు ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ 6న బీజేపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో పార్టీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్.పరశురామ రాజు, బిజెపి రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వై.వి.సుబ్బారావు, పాకాల పాటి రవి రాజు, జిల్లా మాజీ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, నాయకులు ప్రకాష్ రెడ్డి, కె.ఎన్.పి.చక్రవర్తి, పల్లి శ్రీనివాస నాయుడు, ఇల్లి పిల్లి వెంకట్ కైలాస రెడ్డి, వాసు, ధానేష్, పోతన్న, పైడిరాజు, డి.పి. రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంటా దృష్టికి కాలనీ వాసుల సమస్యలు

ఆనందపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



ఆనందపురం పంచాయితీ లోని 24 ఇళ్ల కాలనీలో నెలకొన్న సమస్యలను భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి సోమవారం తీసుకెళ్లా రు. కాలనీలో సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వాటర్ ట్యాంక్ పక్కన నిర్మించిన బిల్డింగ్ పూర్తిగా శిధిలమై కూలిపోయే స్థితిలో ఉందని చిన్నపిల్లలు ఆ పరిసర ప్రాంతంలోనే ఆడుకుంటున్న దృష్ట్యా ప్రమాదలు జరిగే అవకాశం ఉందని వివరించారు. ఆ భవనాన్ని కూల్చివేసి సామాజిక భవనం నిర్మించాలని కోరారు. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఫించన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కుప్ప రామలక్ష్మి కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా జై యాత యువసేన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముడసల శ్రీను, జనసేన పార్టీ కార్యకర్తలు కుప్ప అప్పారావు, చుక్క రాజు, కుప్ప ఆనంద్ పాల్గొన్నారు.

## ఆరిలోవలో ఫిష్ మార్కెట్‌కు భూమిపూజ



ఆరిలోవ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు ఆరిలోవ రైతు బజార్ ప్రక్కన సోమవారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, 13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి జీవీఎంసీ నిధులతో సుమారు 63 లక్షలు రూపాయలతో ఫిష్ మార్కెట్ కు పూజ కార్యక్రమాలతో భూమి పూజ చేశారు. రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, 9వ వార్డు ఇంచార్జి బుడుమూరు గోవింద్ , 11వ వార్డు ఇంచార్జి రాగతి అచ్యుత రావు, 12వ వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు కాకి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఒ బలోపేతానికి ఎన్ఎస్ఇ బోర్డు నిర్ణయాలు

ఆరిలోవ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

లిస్టింగ్ విధానక్రమాన్ని పర్యవేక్షించి, నడిపించడానికి గానూ ప్రత్యేంగా ఐపిఒ కమిటీని తిరిగి నియమించడం ద్వారా ఎన్ఎస్ఇ తన ఐపిఒ పాలనా చట్రాన్ని బలోపేతం చేసింది. టాబ్లేష్ పాండే .ఛైర్ పర్సన్ (నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్), శ్రీనివాస్ ఇంజెటి - సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్),ప్రొఫెసర్ డా. మమతా బిస్వాల్ - సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్),జస్టిస్ (రిటైర్డ్) అభిలాష కుమారి - సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్), ప్రొఫెసర్. జి. శివకుమార్ - సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్), ఆశీష్?కుమార్ చౌహాన్ - సభ్యులు (మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ),లుగా నియామకాలు జరిగాయి. బొగ్గు వినిమయం కోసం పూర్తి యాజమాన్యంలో వుండే అనుబంధ సంస్థ ఏర్పాటుకు ఎన్ఎస్ఇ బోర్డు అనుమతించింది, ఇది నియంత్రణా సంస్థల అనుమతులు పొందాల్సి వుంటుంది. ఈ ప్రతిపాదిత అనుబంధ సంస్థకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అనుమతించినట్టుగా నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్, భారత్ కోల్ ఎక్స్?ఛేంజ్, ఇండియా కోల్ ఎక్స్ఛేంజ్ అని పేరు పెట్టవచ్చునని బోర్డు తెలపింది.

## చనిపోదామన్న యువకుడికి జీవితం నేర్పిన మహారాణి పేట పోలీసులు

### ఆత్మహత్య ఆలోచన నుంచి యువకుడికి ప్రాణదానం - మహారాణి పేట సిఐ దివాకర్ యాదవ్ మానవీయ చొరవ

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



కుటుంబ కలహాలు, పెళ్లి విషయమై ఏర్పడిన మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న యువకుడిని మహారాణి పేట పోలీసులు సమయోచితంగా స్పందించి ప్రాణాలతో కాపాడారు. మానవీయ కోణంలో వ్యవహరించిన పోలీసుల చర్య ప్రశంసనీయమని స్థానికులు కొనియాడుతున్నారు. నల్ల చైతన్య (23) అనే యువకుడు ఇటీవల తన పెళ్లి విషయమై ఇంట్లో ఏర్పడిన గొడవల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో చనిపోదామని నిర్ణయించుకుని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న మహారాణి పేట సీఐ దివాకర్ యాదవ్ వెంటనే స్పందించి, యువకుడితో ఫోన్ ద్వారా మాట్లాడుతూ కౌన్సిలింగ్ నిర్వహించారు. తిరుపతిలో ఉన్న యువకుడిని గుర్తించిన సీఐ దివాకర్ యాదవ్ ప్రత్యేక చొరవతో అతడిని సోమవారం విశాఖపట్నానికి రప్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చి, జీవితంపై ఆశ నింపారు. చివరికి యువకుడిని అతని తల్లికి సురక్షితంగా అప్పగించారు. తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న యువకుడికి భరోసా కల్పించి, ప్రాణాలను కాపాడిన మహారాణి పేట పోలీసుల సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. చట్ట పరిరక్షణకే కాకుండా, సమాజ బాధ్యతను గుర్తించిన పోలీసుల మానవీయతకు ఇది నిదర్శనమని వారు ప్రశంసిస్తున్నారు.

## చుట్టుముట్టిన దుర్వాసన.. గళమెత్తిన జనవాహిని!

### రామచంద్ర నగర్ డంపింగ్ యార్డ్ వద్ద 16 గ్రామాల మహాధర్నా -నరకప్రాయంగా మారిన గాలి.. ఆగ్రహిస్తున్న స్థానికులు -రాంకీ విష వ్యర్థాలపై మండిపాటు -పోలీసుల తీరుపై నిరసన.. వాహనాలు సీజ్ చేయాలని డిమాండ్



గాజువాక,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త :

ఒకవైపు గంగవరం పోర్టు నుంచి వెలువడే పొల్యూషన్.. మరోవైపు డంపింగ్ యార్డ్ నుంచి వస్తున్న విపరీతమైన దుర్వాసన. వెరసి 16 గ్రామాల ప్రజల జీవితం అగమ్యగోచరంగా మారింది. రోగాల బారిన పడుతున్నా అధికారు ల్లో చలనం లేకపోవడంతో ఆగ్రహించిన స్థానికులు సోమవారం 76వ వార్డు రామచంద్ర నగర్ డంపింగ్ యార్డ్ గేటు వద్ద 'మహాధర్నా' నిర్వహించారు. డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొని అధికారులకు తమ నిరసన సెగను రుచి చూపించారు.

### చస్తూ బతుకుతున్నాం...

ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, గాజువాక వైసీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, సీపీఎం నేత రాంబాబు, మంత్రి శంకర్ నారాయణ తదితరులు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు. "డంపింగ్ యార్డ్ దుర్వాసనతో ప్రజలు శ్వాస తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది చాలదన్నట్టు రాంకీ నుంచి వస్తున్న ప్రమాదకరమైన కెమికల్ వ్యర్థాలను ఇక్కడ కుమ్మరిస్తూ పుండు మీద కారం జల్లుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజా ఆగ్రహం తప్పదు!....

తక్షణమే ఈ డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి తరలించాలని, లేని పక్షంలో అధికారులను, ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని నాయకులు హెచ్చరించారు. రాంకీ నుంచి విషవాయువులకు కారణమయ్యే వ్యర్థాలను మోసుకొస్తున్న వాహనాలను పోలీసులు వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కమిటీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో 16 గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు వి.నారాయణరావు, డి.రమణ, నాయుడు, ఎంకె మూర్తి, సతీషు, అప్పలరాజు, జోష్ ని, లక్ష్మీతో పాటు భారీ సంఖ్యలో మహిళలు, బాధితులు పాల్గొన్నారు.

## ఒక ఫోన్ కాల్‌తో న్యాయం..!

### హిజ్రాలు లాక్కున్న డబ్బులు బాధితుడికి తిరిగి అప్పగింత -ఎంవీపీ క్రైమ్ పోలీసుల చాకచక్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

ఇసకతోట సిగ్నల్ పాయింట్ వద్ద ఓ వృద్ధుని నుంచి హిజ్రాలు లాక్కున్న నగదును ఎంవీపీ క్రైమ్ పోలీసులు సత్వర చర్యలతో రికవరీ చేసి బాధితుడికి తిరిగి అప్పగించారు. ఈ వివరాలను ద్వారకా క్రైమ్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి.చక్రధరరావు సోమవారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు.శ్రీకాకుళం జిల్లా లక్ష్మీనర్సుపేట మండలం జాడి పేటకు చెందిన కొమరాపు సుందరి నారాయణ (56) సోమవారం ఉదయం శ్రీకాకుళం నుంచి ఏలూరు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కారు. బస్సు విశాఖపట్నంలోని ఇసకతోట సిగ్నల్ పాయింట్ వద్ద ఆగిన సమయంలో నలుగురు హిజ్రాలు బస్సులోకి ఎక్కి డబ్బులు ఇవ్వాలని కోరారు. దీంతో బాధితుడు పది రూపాయలు ఇవ్వగా, అతని వద్ద ఉన్న డబ్బులన్నీ తీసుకుని ఆశీర్వదించి తిరిగి ఇస్తామని చెప్పి రూ.1500 తీసుకుని బస్సు దిగి వెళ్లిపోయారు.దీంతో ఆందోళనకు గురైన బాధితుడు విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని జరిగిన విషయం అక్కడున్న వ్యక్తికి వివరించాడు. అతని సూచన మేరకు పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీకి ఫోన్ చేయగా, ఆయన తక్షణమే స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని ఎంవీపీ క్రైమ్ పోలీసులను ఆదేశించారు.దీంతో ఎంవీపీ క్రైమ్ పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి ఘటనకు పాల్పడిన హిజ్రాలను గుర్తించారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వారి వద్ద నుంచి రూ.1500 నగదును రికవరీ చేసి ద్వారకా క్రైమ్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి. చక్రధరరావు చేతుల మీదుగా బాధితుడికి అప్పగించారు. ఈ ఘటనలో చాకచక్యంగా వ్యవహరించిన ఎంవీపీ క్రైమ్ ఎస్సై సీహెచ్ రామదాస్‌తో పాటు కానిస్టేబుల్స్ ఎస్. హరిప్రసాద్, ఎన్. జగత్ కిరణ్‌లను పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ అభినందించారు.




## విశాఖ పోలీస్ కమిషనర్ పీజీఆర్ఎస్‌కు 105 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీసు శాఖ ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి సోమవారం 105 ఫిర్యాదులు అందాయి. నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ సబ్‌డివిజన్లకు చెందిన ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను రాతపూర్వకంగా కమిషనర్‌కు అందజేశారు. ఫిర్యాదులను పరిశీలించిన సీపీ శంఖబ్రత బాగ్చీ, ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి, ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల్లో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యాభర్తల గొడవలు, మోసాలకు సంబంధించిన అంశాలు, సివిల్ కేసులపై ఉన్న ఫిర్యాదులు అధికంగా ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## భర్త వేధింపులతో భార్య ఆత్మహత్య



గాజువాక,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త

భర్త మద్యం మత్తులో చేసే వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్యకు పాల్పడింది. మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధి గుల్లపాలెం వుడా కాలనీ లో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మల్కాపురం పోలీస్ స్టేషన్ సి ఐ గొలగాని అప్పారావు తెలిపిన వివరాలు ప్రకారం..శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన వేములపూడి జయ (29) భర్త పట్టాలు పెయింటర్‌గా పని చేస్తూ మద్యానికి బానిసై రోజూ ఆమెను మానసికంగా వేధించేవాడు. దింతో ఆదివారం రాత్రి 11.30 గంటల మధ్య చిన్నపాటి గొడవ అనంతరం జయ బెడ్‌రూమ్‌లోకి వెళ్లి చున్నీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఆమె తండ్రి కనకరాజు ఫిర్యాదు మేరకు మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కి తరలించి భర్తపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతు రాలికి ఐదేళ్ల కుమార్తె, మూడేళ్ల కుమారుడు ఉన్నారు.

## 12న అఖిలభారత సమ్మెను జయప్రదం చేయండి

గాజువాక,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న చేపట్టే అఖిలభారత సమ్మెను విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, వైఆర్‌టీయూసీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆర్.లక్ష్మణ మూర్తి, భోగవిల్లి నాగభూషణం, ఆర్.అనిల్ కుమార్, జి.రాంబాబు మాట్లాడుతూ.. కొత్త లేబర్ కోడ్‌లతో కార్మికులు బానిసలుగా మారుతారని, సమ్మె చేసే హక్కుతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హక్కుల రక్షణ కోసం కార్మికులంతా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.పెంటారావు, జి.నరేష్, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక బీమా ఆసుపత్రిలో మందుల కొరతపై ఆగ్రహం

### -ఎమ్మెల్యే గణబాబు పరిశీలన... సిపిఐ వినతిపత్రం

గాజువాక,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు సోమవారం ఉదయం కార్మిక బీమా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు నేతృత్వంలో కమ్యూనిస్టు పార్టీ బృందం ఎమ్మెల్యేకు, ఆసుపత్రి సూపరిం టెండెంట్‌కు వినతిపత్రం అందజేసింది. కాంట్రాక్ట్ కార్మికుల జీతాల నుంచి నెలనెలా బీమా చందాలు వసూలు చేస్తున్నప్పటికీ, ఆసుపత్రిలో కనీస వైద్య సదుపాయాలు కూడా లేకపోవడం దారుణమని సిపిఐ నేతలు విమర్శించారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద కార్మిక బీమా ఆసుపత్రిగా పేరున్న ఈ ఆసుపత్రిలో గత ఆరు నెలలుగా మందుల కొరత నెలకొన్నదని తెలిపారు. బీపీ మాత్రలు కూడా అందుబాటులో లేకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆసుపత్రికి సరిపడా మందులు, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## 87వ వార్డులో నీటి సరఫరా నిలిపివేత

గాజువాక,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి వద్ద ఉన్న 2000 కేఎల్ సామర్థ్యం కలిగిన మంచినీటి నిల్వ ట్యాంకును శుభ్రం చేయడంతో పాటు, ప్రధాన వాల్వ్ మార్పిడి పనులను అధికారులు చేపట్టను న్నారు. ఈ మరమ్మత్తు పనుల కారణంగా బుధవారం వార్డు వ్యాప్తంగా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచి నీటి సరఫరా విభాగం అధికారులు వెల్లడించారు. పనులు పూర్తయిన వెంటనే సరఫరా పునరుద్ధరిస్తామని పేర్కొంటూ.. ప్రజలకు కలిగే ఇబ్బందికి చింతిస్తున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలు ఈ విషయాన్ని గమనించి ముందస్తుగా నీటిని నిల్వ చేసుకోవాలని, పనుల నిర్వహణలో సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.

## ఐఐఏఎంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్‌ల ప్రోగ్రామ్ ప్రారంభం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



ఇంటిగ్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ (ఐఐఏఎం), విశాఖపట్నంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్‌ల ప్రోగ్రామ్‌ను సోమవారం ప్రారంభించారు. ఐఐఏఎం క్యాంపస్‌లోని రతన్ తాతా హాల్ ఆఫ్ విజ్‌డమ్‌లో జరిగిన కార్యక్రమంలో దీప ప్రజ్వలనతో సమావేశానికి శ్రీకారం చుట్టారు. రీడ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వి. కృష్ణ మోహన్ మాట్లాడుతూ, ఐడియేషన్, వాలిడేషన్, పిచింగ్, ఇన్నోవేషన్ అంశాలపై విద్యార్థుల్లో ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించడమే ఈ ప్రోగ్రామ్ లక్ష్యమని తెలిపారు. డీన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.పి. రవీంద్ర, పిజిడిఎం విద్యార్థులకు గ్లోబల్ పిచింగ్, స్టార్టప్ వాలిడేషన్‌కు ఇది తొలి దశగా ఉపయోగపడుతుందని చెప్పారు. చీఫ్ గెస్ట్ రవి ఈశ్వరపు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా ఉద్యోగ సృష్టి సాధ్యమని పేర్కొనగా, గెస్ట్ ఆఫ్ ఆనర్ మిస్టర్ సుభజిత్ బిస్వాస్ బిజినెస్ అనలిటిక్స్, ఏఐ/ఎమ్.ఎల్, డేటా సైన్స్ రంగాలపై అవగాహన కల్పించారు.

## ఆర్థిక అంశాలపై అవగాహనతోనే భద్రమైన భవిష్యత్తు

### -ఫైనాన్షియల్ లిటరసీ వీక్ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



ప్రజల్లో ఆర్థిక అవగాహనను పెంపొందించడమే లక్ష్యంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ఫైనాన్షియల్ లిటరసీ వీక్ -2026"ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఎల్.డి.ఎం. శ్రీనివాసరావు, బ్యాంకు అధికారులతో కలిసి సోమవారం తన ఛాంబర్లో లిటరసీ వీక్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదుపు ప్రాముఖ్యత, బాధ్యతాయుత రుణ వినియోగం, డిజిటల్ లావాదేవీల భద్రత, సైబర్ మోసాల నివారణ, బీమా, పెన్షన్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండటంతోనే భద్రమైన భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు అనధికారిక పెట్టుబడి పథకాలకు దూరంగా ఉండాలని, అధికారిక బ్యాంకులు, ఆర్థిక సంస్థల సేవలను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురైన వెంటనే ఏ.ఎవతీషతీఅవ.స్త్రశీజ.అలలో ఫిర్యాదు చేయాలని, 1930 హెల్ప్‌లైన్ను సంప్రదించాలన్నారు. ఫైనాన్షియల్ లిటరసీ వీక్ సందర్భంగా జిల్లాలో నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు, మహిళలు, రైతులు, స్వయం ఉపాధి వర్గాలు చురుగ్గా పాల్గొని ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.




# కసింకోట పిఎసిఎస్‌ను సందర్శించిన డిసిసిబి చైర్మన్ "కోన"

**కసింకోట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త;**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ "ప్రజల వద్దకే పాలన" ఆలోచనకు అనుగుణంగా అనకాపల్లి జిల్లాలోని కసింకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం , నర్సింగబిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో రైతులు తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా పంటలకు సరిపడా యూరియా అందడం లేదని, పంట రుణాల పరిమితిని పెంచాలని, భూమి తాకట్టు రుణాలు పెంచాలని, కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ విషయాలపై కోన తాతారావు మాట్లాడుతూ, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పంట దిగుబడి 100 పెరగడంతో యూరియా వినియోగం పెరిగిందని తెలిపారు. అయినప్పటికీ మార్క్‌ఫెడ్‌తో చర్చించి మూడు రోజుల్లో కావలసినంత యూరియా పిఎసిఎస్‌లకు పంపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అనకాపల్లి ఎమ్మెల్యే సహకారంతో ప్రైవేట్ ఏజెన్సీలకు యూరియా సరఫరాను నిలిపివేసి, పి ఎస్ సి ఎస్ ద్వారా రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పంట రుణాల పరిమితి పెంపుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామని, ఎస్టి ఇతరులకు రుణాలను ఎకరాకు రూ.5 లక్షల నుంచి అవసరాన్ని బట్టి పెంచుతామని తెలిపారు. డిసిసిబి బ్యాంకుల్లో డ్వాక్రా రుణాలు ఎస్ హెచ్ జి రూ.3 లక్షల వరకు 7 వడ్డీతో, రూ.3 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు 9.50





వడ్డీతో, ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇతర బ్యాంకుల్లో రూ.5000 వరకు ప్రాసెసింగ్ చార్జీలు,ఎక్కువ వడ్డీ వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల రైతులు డిసిసిబి రుణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.గతంలో మరణించిన రైతుకు ఇచ్చే ఇన్సూరెన్స్ రూ.15,000 ఉండగా, ప్రస్తుతం దాన్ని రూ.50,000 కు పెంచామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన రైతుకు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ అందిస్తున్నామని, అలాగే పిఎంఎస్‌బి వై పథకం కింద ఎల్ఐసి ద్వారా మరో రూ.2 లక్షల బీమా అందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతిఇంటికి సౌరవిద్యుత్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా కసింకోట పిఎసిఎస్ చైర్మన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు సంఘానికి చెందిన 50 సెంట్ల ఖాళీ స్థలం ఉందని, కసింకోట మండలంలో కళ్యాణమండపం లేదని, నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఆ స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే సహకారంతో నాబార్డ్ ఆప్కాబ్ సౌజన్యంతో కళ్యాణమండపం నిర్మాణం చేపడతామని హామీఇచ్చారు.అలాగే నర్సింగబిల్లి పిఎసిఎస్ చైర్మన్ మజ్జి నిరంజన్ కుమార్ మా సొసైటీకి ప్రహరీ గోడలు అవసరమని కోరగా, దీనిపై చైర్మన్ కోన తాతారావు తప్పకుండా నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డివిఎస్ వర్మ, కసింకోట పి ఎస్ సి ఎస్ చైర్మన్ సిదిరెడ్డి శ్రీనివాస రావు, నర్సింగపల్లి చైర్మన్ మజ్జి నిరంజన్ కుమార్, సంఘ డైరెక్టర్లు, అనకాపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎం. రజిని, సూపర్వైజర్లు, సంఘ సీఈవోలు, ఇతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ ఇప్పించండి

**- ఎమ్మెల్యేకు ప్రైవేట్ యజమాన్యాలు వినతి**

**చోడవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
తమకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని చోడవరం నియోజకవర్గంలో గల డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం వారంతా కలిసి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఫీజు రీయంబర్స్ మెంటు(ఆర్ టి ఎఫ్ ) పై



వినతిపత్రం అందజేశారు. బకాయిలు పేరుకుపోవడం వల్ల తాము ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఫీజు రియంబర్స్మెంట్(ఆర్ టి ఎఫ్ ) బకాయిలు విషయం విద్యాశాఖమంత్రి లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉషోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ పి దొరబాబు, ఎస్ ఎస్ పి డిగ్రీ కళాశాల చైర్మన్ బంగారు నాయుడు,ఇంచార్జ్ నాయుడు, విద్యార్థి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి అర్జున్ రావు,ఏ ఓ సిహెచ్ దేవుడి నాయుడు, పూసర్ల సంతోష్ కుమార్, ఫోర్ ఎస్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ అచ్చం నాయుడు, గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ సుగర్స్‌లో రెండు విద్యుత్తు మోటార్లు చోరీ

**చోడవరం,ఫిబ్రవరి 9. ప్రభాతవార్త:**
ఆర్థిక భారంతో సతమతవుతు న్నగోవాడ షుగర్స్ పై మోలుగుతున్న నక్క మీద తాటిపండు పడ్డట్లు దొంగలు తమ పని తాము చేసుకుపోతున్నారు. ఫ్యాక్టరీకి చెరకు సరాఫరా చేసిన రైతులకు, కార్మికులకు పేమెంట్లు ఇవ్వలేక ప్రభుత్వం సాయం కోసం ఎదురు చూస్తున్నా సమయంలో తాజాగా ఫాక్టరీ బయట



ఈటీపీ ప్లాంట్ ప్రాంతంలో మొలాసిస్ తోడేందుకు వినియోగించే 15 హెచ్ పీ కెపాసిటీ గల రెండు విద్యుత్తు మోటార్లు గుర్తు తెలియని వ్యక్తులు పట్టుకు పోయినట్లు శనివారం గుర్తించినట్లు తెలిసింది.అయితే ఈ సంఘటన 15 రోజుల క్రితమే జరిగిందని చెబుతున్నారు. అలాగే తరచుగా ఫ్యాక్టరీలో చిన్న చిన్న ఇనుప సామాగ్రి కూడా చోరీకి గురవుతుందని తెలుస్తుంది. మోటార్లు సాధారణంగా ఒకరిద్దరు తీసుకెళ్ళడం సాధ్యం కాదు.రెండు మోటార్లు సుమారు లక్ష రూపాయలు ఉండవచ్చు.వీటిని ఏదైనా వాహనంలో తీసుకెళ్ళాలి తప్ప మోసుకుంటూ వెళ్ళడం కష్టం.రెండు మోటార్లు ఎత్తుకు పోయినా సెక్యూరిటీ సిబ్బంది కానీ, ఇతర సిబ్బంది ఎవరూ చూడకపోవడం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.అయితే ఇంతవరకు పోలీసులకు కూడా ఫిర్యాదు చేయలేదని తెలిసింది.అంత బరువు గల విద్యుత్ మోటార్లే ఎత్తుకు పోతే చిన్న చిన్న పరికరాలు దొంగతనానికి గురి కావడం పెద్ద వింత కాకపోవచ్చు.ప్రస్తుతం ఫాక్టరీ నడపలేక మూసివేసిన సందర్భంలో మరింత బాధ్యతగా సెక్యూరిటీ సిబ్బంది వ్యవహరించాలని, మోటార్లు దొంగతనం లో ఇంటి దొంగల సహాయం ఏమైనా ఉందా లేదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని రైతుల కోరుతున్నారు.

## సత్య సాయి సేవా సంస్థ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థినులు.!

**(నక్కపల్లి,ప్రభాతవార్త)**
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో" సమాజంలో పరివర్తన రావాలంటే ముందు నీలో మార్పు రావాలి "అనే అంశం పై జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో నక్కపల్లి పట్టణానికి చెందిన విద్యార్థినిలు సత్తా చాటారు. ఈ పోటీల్లో నక్కపల్లి బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి



చదువుతున్న అమలకంటి అప్పారావు కుమార్తె రెండో స్థానం సాధించగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న డి. పుష్పాలత అనకాపల్లి జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య తెలిపారు. విజేతకు సత్యసాయి సంస్థ తరఫున నున్న విశ్వేశ్వరరావు, కక్కిరాల సురేష్, భగవాన్ సాయిరాంల చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్ మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పృధ్వీరాజ్ ,గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎంపీడీవోకి మహిళలు వినతి.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
మండలంలోని జి .జగన్నాథపురం శివారు సీతానగరం గ్రామంలో త్రాగడానికి మంచినీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరణం ఈశ్వరరావు, పాయకరా వుపేట నియోజకవర్గం



ఎస్సీ సెల్ కన్వీనర్ కాకర వెంకట్రావు, నానేపల్లి గోవిందు తదితరుల ఆధ్వర్యంలో మహిళలు అవి రెడ్డి సుజాత ,భాస్కరమ్మ ,దేవి, సీత, గెడ్డమూరి అనంతలక్ష్మి లు కలసి ఆ గ్రామ మహిళలు సోమవారం ఎంపీడీవో బీ. చైతన్యకు వినతి పత్రం అందజేశారు. ఆమెతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లారు మంచినీటి సమస్య పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తామని ఎంపీడీవో చైతన్యతో పాటు నానాజీ వారికి మాటిచ్చారు.

## కొత్తపల్లిలో రోడ్డు భద్రత పై అప్రమత్తంగా ఉండాలి

**- కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు**

**కశింకోట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త;**
కశింకోట మండలం, కొత్తపల్లి లో రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. సోమవారం కొత్తపల్లి గ్రామంలో కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో, సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో, ఎస్సై పీ. మనోజ్ కుమార్ పోలీస్ సిబ్బంది కలిసి గ్రామస్థులతో రోడ్డు భద్రతపై



అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై గ్రామస్థులకు వివరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సీఐ స్వామి నాయుడు పేర్కొన్నారు., ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ కుటుంబ భద్రతను కాపాడుకోవాలని సూచించారు. గ్రామస్థులు కూడా పోలీసుల సూచనలకు సానుకూలంగా స్పందించి, రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని తెలియజేశారు.

## జనసేన పార్టీ సంస్థ గత బలోపేతానికి కొణతాల చర్యలు

**- వైసిపి కీలక నేతలకు గేలం 81 వ వార్డు కార్పొరేటర్ సౌజన్య గ్రీన్ సిగ్నల్**

**అనకాపల్లి జనవరి 9 (ప్రభాతవార్త)**
తన ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీని సంస్థ గతంగా బలోపేతం చేసేందుకు స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సన్నద్ధమయ్యారు. జీవిఎంసీ పదవీకాలం ముగుస్తుండడం, మరోవైపు గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీకాలం కూడా ముగిసే సమయం ఆసన్నం కావడం తదితర పరిణామాల నేపథ్యం



లో జనసేన పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకునేందుకు చర్యలు చేపట్టారు. అదే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇటు ప్రజలతో అటు కూటమి పార్టీ లకేడర్ తో కొణతాల మేమేకమవుతున్నారు. ఎమ్మెల్యే రామకృష్ణను వైయస్సార్సీపి కి చెందిన 81 వ వార్డు కార్పొరేటర్ పీలా సౌజన్య రాంబాబు తన కుటుంబీకులతో పాటు ఆదివారం రాత్రి కలిసి జనసేన పార్టీలో చేరి నాయకత్వంలో పనిచేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అప్పట్లో ఆ పార్టీలో ఉన్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సిఫార్సుతో పార్టీ టికెట్ పొంది ఆయన మద్దతుతో కార్పొరేటర్ గా పీలా సౌజన్య విజయం సాధించారు. గత అసెంబ్లీ ఎన్నికల తరుణంలో మాజీ మంత్రి వీరభద్రరావు వైసీపీకి గుడ్ బై చెప్పి గత ఎన్నికల్లోనే తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరభద్రరావు తో పాటు మరో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. కార్పొరేట్ సౌజన్య మాత్రం వైసీపీలోనే ఉండిపోయారు. గత ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయం కోసం పని చేశారు. వైసీపీకి చెందిన జీవిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై కూటమి పార్టీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా కూటమి మేయర్ అభ్యర్థి పీలా శ్రీనివాసరావు కు అనుకూలంగా ఓటు వేశారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ నాయకత్వం పట్ల విశ్వాసంతోనే మేయర్ అభ్యర్థి ఎన్నిక వరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో కార్పొరేట్ సౌజన్య ప్రకటించారు. అప్పట్నుంచి తటస్థంగానే మెలుగుతున్న కార్పొరేటర్ సౌజన్య తన కుటుంబీకులతో పాటు ఎమ్మెల్యే రామకృష్ణను ఆదివారం కలిసి వార్డు పరిధిలో నిర్మాణం పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని. వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరపాలని అభ్యర్థించారు. కార్పొరేటర్ గా తమ పదవి కాలం పూర్తయిన వెంటనే జనసేన పార్టీలో చేరి మీ నాయకత్వంలో పనిచేస్తామని ఎమ్మెల్యే రామకృష్ణ కు భరోసా ఇచ్చారు. అనకాపల్లి అసెంబ్లీ పరిధిలో జీవిఎంసీ 5 వార్డులు పరిధికి విస్తరించి ఉంది. ఈ వార్డులన్నింటిలోనూ జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే రామకృష్ణ తగు చర్యలు చేపట్టారు. అనకాపల్లి మండల పరిధిలో వివిధ గ్రామాల్లో జనసేన పార్టీ సంస్థగతంగా బలంగా ఉంది. కసింకోట మండల పరిధిలో తెలుగుదేశం పార్టీకి వ్యక్తిగత బలం కలిగిన నేతలు ఎక్కువగా ఉన్నారు. బిజెపి పార్టీ కూడా మండల కేంద్రమైన కసింకోట, తాళ్లపాలెంలో కూడా బలంగా ఉంది.

## ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థికి గాయం...

**పట్టించుకోని పాఠశాల యాజమాన్యం... ఆగ్రహించిన విద్యార్థి తల్లిదండ్రులు...**

**ఎలమంచిలి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**
పట్టణంలోనే ప్రైవేటు పాఠశాలల్లోని రెండో తరగతి చదువుతున్న సాయి దీక్షిత్ పాఠశాల ఆవరణలోనే మెడకి గాయమవడంతో సాయంత్రం తండ్రి పాఠశాల నుండి ఇంటికి తీసుకు వెళ్ళడానికి వచ్చినప్పుడు మెడకి గాయం చూసి వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి తరువాత



పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించడంతో పాఠశాలలోని చదువుతున్న విద్యార్థికి ఏమైనా అయితే ఇలాగే వదిలేస్తారా అంటూ నిలదీశారు దీనిపై స్కూలు యాజమాన్యం ముందు ఒకరినొకరు మాకు తెలియదు మాకు తెలియదు అంటూ సమాధానం ఇవ్వగా విద్యార్థి తల్లిదండ్రులతో పాటు వచ్చిన స్థానిక నాయకులు గట్టిగా ప్రశ్నించడంతో ప్రిన్సిపాల్ మరల లాంటిది సంఘటన జరగకుండా క చర్యలు తీసుకుంటానని తెలపడంతో తల్లిదండ్రులు విద్యార్థిని తీసుకుని తిరిగి పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనిపై పట్టణ పోలీస్ స్టేషన్లో విద్యార్థి తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యం పై ఫిర్యాదు చేశారు.ఈ సంఘటనపై స్థానికులు రెండో తరగతి విద్యార్థులు పాఠశాల యాజమాన్యం సరైన దృష్టి సారించకుండా ఉండడం వల్ల ఎలాంటి సంఘటన జరుగుతున్నాయని చర్చించుకుంటున్నారు.

## ఆరోగ్యానికి అండగా ఎస్ బి ఐ చేయూత

**(రాంబిల్లి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త)**
రాంబిల్లి మండలం లో పేద రోగులకు వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీ హెచ్ సి) స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేయూత అందించింది, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)గా రూ 3 లక్షలు విలువైన 23 రకాల వైద్య పరికరాలను సోమవారం ఆస్పత్రికి అందజేశారు, పి హెచ్ సి కి వచ్చే గ్రామీణ రోగులకు ఉపయోగపడే పరికరాలను స్థానిక భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బిఐ)శాఖ




మేనేజర్ పి. ఆశకిరణ్ వైద్యాధికారి కే. అనిల్ కుమార్ కు ఈ పరికరాలను అందజేశారు, గన్ టైపు ధర్మామీటర్లు 4, వీల్ చైర్, డిజిటల్ ధర్మ మీటర్లు 3, కంప్యూటర్లు 2, ప్రింటర్లు, ముగ్గురు కూర్చుని సామర్థం ఉన్న కుర్చీలు 4, వాటర్ హీటర్ 1, బీపీ తనిఖీ చేసే పరికరాలు మూడు, ఇలా మొత్తం 23 పరికరాలు ఆసుపత్రికి అందించారు, ఎస్ బి ఐ అందించిన వైద్య పరికరాలు అన్ని విధాల రోగులకు ఉపయోగపడతాయని వైద్యాధికారి అనిల్ కుమార్ చెప్పారు, ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఎస్ ఏ ఉమాశంకర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరీతిగతినే పూర్తి చేయండి

**- డిప్యూటీ ఎంపీడీవో బి. సత్యనారాయణ**

**(ఎస్.రాయవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త)**
సోమవారం మండలంలోని క్రరివానిపాలెం.. లింగరాజు పాలెం.. పెద ఉప్పలం గ్రామ పంచాయతీలలో అమలు జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ సచివాలయంలో క్లస్టర్ వారీగా తక్షణం పూర్తి చేయాలని.. సర్వే ప్రక్రియను పారదర్శకంగా కచ్చితమైన సమాచారంతో పూర్తి చేయాలని అయన పేర్కొన్నారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శిలు నాగరాజు.. రవీంద్రబాబు.. అప్పలరాజు. తదితరులుపాల్గొన్నారు



## కోతులు, కుక్కల బెడతతో బెంబలెత్తిపోతున్న పట్టణ ప్రజలు

**- కుక్కల దాడిలో ఒక్కరోజులోనే 11మంది ఆసుపత్రిలో చేరిక...**

**ఎలమంచిలి ,ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ పరిధిలోని పట్టణములో కోతులు, కుక్కల బెడదతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆదివారం సాయంత్రం నాగేందర్ కాలనీ పరిసర ప్రాంతాలలో కుక్కకాటుకు 11 మంది ఆసుపత్రికి పాలయ్యారు. పట్టణం లోని ఏ వీధిలో చూసిన ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా తిరగ డంతో పాఠశాల కెళ్లే విద్యార్థులు తిరిగి



ఎలా వస్తారని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. మరోపక్క కోతులు గుంపులు గుంపులుగా వీధుల్లో ఇళ్ళలో కూడా వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ఎంతోకాలంగా మున్సిపల్ అధికారులకు రాజకీయ నాయకులకు పట్టణ ప్రజలు తమ గోడును వినిపించుకుంటున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారు. మున్సిపల్ అధికారులు ప్రకటనకు మాత్రమే పరిమితమవుగా రాజకీయ నాయకులు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకులు కోతులు, కుక్కల బెడద నుండి రక్షించాలంటూ పట్టణ ప్రజలు వాపోతున్నారు.

## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వద్దు

**- డి.అర్వో వై.సత్యన్నారాయణరావు**

**అనకాపల్లి ఫిబ్రవరి, 9 (ప్రభాతవార్త):**
భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు ఆదేశించారు. సోమవారం



కలెక్టరేట్ సమావేశ మందిరం1 , 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమలలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ, ఎన్ ఎ ఓ బి, బి జె యు ఆర్ ఎస్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు రామమణి లు జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 131 మరియు రెవిన్యూ క్లినిక్ లో 197 అర్జీలు మొత్తం 328 అర్జీలు స్వీకరించడం జరిగిందని డి. అర్వో తెలిపారు. కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, బి జె ఆర్ ఎస్, ఎన్ ఎ ఓ బి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, మెప్మా, ఐ సి డి ఎస్, కె సరోజినీ, సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా సర్వే , భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మరిడిమాంబ సారే ఊరేగింపు

**అనకాపల్లి ఫిబ్రవరి 9: (ప్రభాతవార్త)**
స్థానిక విజయరామరాజుపేటలో కొలువైయున్న శ్రీ మరిడిమంబ అమ్మవారి ఆలయం 10వార్షికోత్సవం సందర్భంగా సోమవారం అమ్మవారికి భక్తులు సారే సమర్పించారు. విజయరామరాజుపేట చుట్టుపక్కల విధులు నుండి మహిళలు వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లు తయారుచేసి ఊరేగించి గా అమ్మవారికి సమర్పించి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామ సత్యనారాయణ, కార్యదర్శి పలకా రాము, ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, ట్రెజరర్ పిట్టబుద్దేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీరు ప్రసాద్

**అనకాపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ భారత ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు"స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా"(15 రోజుల అవగాహన, ప్రచారం ) కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతిక సేవలను చేరువ చేయడం, విద్యుత్ వినియోగంపై అవగాహన పెంపొందించడం, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల విశిష్టతను వివరించడమే ఈ పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే ప్రయోజనాలు ప్రీపెయిడ్ సౌకర్యం వినియోగదారులు తమ అవసరానికి తగినట్లుగా ముందస్తు చెల్లింపులు చేసుకోవచ్చు. మొబైల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు విద్యుత్ వినియోగ వివరాలను తెలుసుకోవచ్చు. ఈ మొబైల్ అప్లికేషన్ ద్వారా, వినియోగదారులు తమ గంటల, రోజుల, వారం, నెల సంవత్సర కాల వ్యవధిలో తన వినియోగ వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. తమ అవసరాల మేర విద్యుత్ వినియొగములను పరిశీలన చేసి పొదుపు చేసుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా అనకాపల్లి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, మొబైల్ యాప్ ఇన్‌స్టాలేషన్ సహాయ కేంద్రాలు మరియు స్మార్ట్ మీటర్ల పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్మార్ట్ మీటర్ల అమరిక ప్రక్రియలో సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ విజ్ఞప్తి చేసారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలవిద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త)**
ఎస్ రాయవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కళ్లద్దాలు ఉచితంగా అందజేశారు. ఇటీవల సర్వసిద్ధి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వాసంతి ఆధ్వర్యంలో కంటి డాక్టర్ కే. లక్ష్మి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 36 మంది విద్యార్థులకు కళ్ళద్దాల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీసం ప్రసాదు. ఉపాధ్యాయులు.ఎండి షాదిక్. అరుణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



ong-8_ong-8.qxd 2/10/2026 12:10 AM Page 1



## సెజ్ భూములకు నష్టపరిహారం చెల్లించటానికి మెలికలు

**(రాంబిల్లి ఫిబ్రవరి 9, ప్రభాతవార్త)**

మండలంలో తమ భూములు సంబంధించిన అన్ని ఆధారాలు సమర్పించిన పరిహారం చెల్లించేందుకు ఏపీఐఐసీ భూసేకరణ అధికారులు లేనిపోని సాకులు చెప్తున్నారని జడ్. చింతువా గ్రామానికి చెందిన రైతులు వాపోయారు, ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) రెండో విడత భూ సేకరణలో ఉన్న తమ భూములకు పరిహారం చెల్లించమని ఏపీఐఐసీ కార్యాలయం చుట్టూ తిరగడంతో పాటుగా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశామని రైతులు చెప్పారు, సాగు అడంగల్ లో భూమిలేని రైతుల పేర్లు నమోదు చేయడంతో వాటి నకలతో తో తమకు వాటా ఉందని కొందరు రైతులు దరఖాస్తు చేశారని అందువలనే పరిహారం ఇవ్వడం లేదని చెబుతున్నారని చెల్లారి. దేవుడమ్మ ఆవేదన వ్యక్తం చేసింది, జడ్. చింతువా సర్వేనెంబర్ 173 2 లో 1.56 ఎకరాల విస్తీర్ణంలో తనతో పాటు మరో ముగ్గురు వాటాదారులు ఉన్నారని ఆమె తెలిపింది, ఆ భూమి సంబంధించి తమ యాజమాన్య హక్కులు కలిగిన అన్ని పత్రాలతో పాటుగా బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డులు అధికారులకు సమర్పించామని చెప్పారు, రెండు నెలలుగా ఏపీఐఐసీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కాలయాపన చేస్తున్నారని రైతులు వాపోయారు, ఈ విషయమై ఏపీఐఐసీ ఆర్ఐ ఈశ్వరరావును సంప్రదించగా జెడ్. చింతువా గ్రామంలో 30 ఎకరాల వరకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందన్నారు, కొందరు రైతులు అడంగల్ దస్త్రాలతో పరిహారం ఇవ్వమని దరఖాస్తు చేయడంతో తహసిల్దార్ కార్యాలయానికి వాటిని పంపించామని ఆయన చెప్పారు, తహసిల్దార్ కార్యాలయం నుంచి సాగులో చాలామంది రైతులు ఉన్నట్లు నివేదిక అందడంతో పరిశీలన చేస్తున్నామని ఆయన చెప్పారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన రైతులకు పరిహారం చెల్లించేందుకు ప్రత్యేక ఉప కలెక్టర్ దృష్టిలో పెడతామని ఆర్ఐ ఈశ్వరరావు వివరించారు.

## మహిళ ఎస్ హెచ్ జి సంఘాలకు ప్రభుత్వ చేయూత

**(రాంబిల్లి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త)**



స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) తో పేద మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వసంతవాడ వెంకటేశ్వరరావు (దిన్ను బాబు) చెప్పారు, రాంబిల్లి మండలం భోగాపురం లో సోమవారం ఎస్ హెచ్ జి సభ్యురాలు ఎండమూరి పద్మకు అందజేసిన ఆమ్లెట్ బండి (ఎగ్ కార్ట్)ను ఆయన ప్రారంభించారు, ఎస్ హెచ్ జి లో పేదలైన సభ్యురాళ్లు స్వయం ఉపాధి పొందే విధంగా ప్రభుత్వం నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ (ఎన్ ఈ సి సి) తో ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు, సమకూర్చిన రూ 50 వేలు తిరిగి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు, రాబోయే రోజుల్లో మరింత పేద మహిళలకు వీటిని అందించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో వెలుగు ఏపి ఎం ఎం. పద్మ, కూటమి నాయకులు, వెలుగు సీసీలు మరియు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత నుంచి డిజిటల్ సాక్షరత వరకు విశాఖ గ్రామీణ బ్యాంక్ కార్యక్రమం

**(రాంబిల్లి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాఖ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల ప్రభావతి మరియు టిడిపి యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు మాట్లాడుతూ పిల్లలు ఉన్నత చదువులు చదువుతూ ఆర్థికంగా ఎదగాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్నతనం నుంచి పొదుపు అలవాటు చేసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు బిఇ హేమలత, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో నలుగురు పేకాట రాయుళ్లను

**ఎలమంచిలి ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



మండలంలోని పులపర్తి గ్రామంలో ఊరు చివరన పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను రూరల్ ఎస్ఐ ఉపేంద్ర అదుపులోకి తీసుకున్నారు. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ ఉపేంద్ర సిబ్బందితో కలిసి సోమవారం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 3870 నగదు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉపేంద్ర హెచ్చరించారు.

## టెన్త్ విద్యార్థులు కష్టపడి చదవాలి మంచి ఫలితాలు సాధించాలి

**- డిప్యూటీ డీఈవో పి. అప్పారావు**

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త)**



మండలంలో పెదఉప్పలం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న నైట్ స్టడీ అవర్స్ ను సోమవారం డిప్యూటీ డీఈవో పి.అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించి చదవాలని అలాగే ఒక టైం టేబుల్ రూపొందించుకొని దాని ప్రకారం చదువుకోవాలన్నారు విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి జవాబులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయలక్ష్మి. ఉపాధ్యాయులు లోవరాజు. రమేష్. పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కి ప్రథమ బహుమతి

**పాడేరు,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ: కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ, మై భారత్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడల పోటీలకు గాను వాలీబాల్ (పురుషులు) ప్రథమ బహుమతి ని అలాగే బాలికల విభాగంలో ప్రథమ బహుమతిని గెలుపొందారు. అలాగే షాట్ పుట్ లో కూడా ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుపొందారు అని ఫిజికల్ డైరెక్టర్ కె. ప్రసాద్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## కొత్తగా ఐదు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

**పాడేరు,ఫిబ్రవరి9, ప్రభాతవార్త**





గ్రామంలో విద్యుత్ లైన్లు సరిచేసిన సిబ్బంది: పాడేరు మండలం గొందూరు పంచాయతీ పాలమనుసం కలో శనివారం విద్యుత్ స్తంభం ఇంటిపై పడి ఇద్దరు స్వల్ప గాయాలు పడిన ఘటన విధితమే. విద్యుత్ శాఖ ఈ ఈ వేణుగోపాల్ వెంటనే స్పందించి గ్రామం మొత్తంగా కొత్తగా ఐదు స్తంభాలు ఏర్పాటు చేసారు. లైన్ ఇన్స్పెక్టర్ త్రిమూర్తులు, లైన్మెన్ శ్రీనివాసరావు ఇతర విద్యుత్ సిబ్బంది హుటాహుటిన గ్రామంలో స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్తు లైను సరి చేశారు. స్వల్ప గాయాలతో బయటపడిన వారు కోల్కున్నారని, విద్యుత్ స్తంభాల సక్రమంగా వినియోగించు కోవాలని విద్యుత్ సిబ్బంది గ్రామస్తులకు తెలియజేశారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పాడేరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**



భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుమణి శ్రీ పూజ సహాయ కలెక్టర్ కే. సాకేత్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆవిష్కరించారు.గీ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాతు నాయుడు , డీఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్ హెచ్ఎం ప్రభుత్వ అధికారులే కారణం: జిఎస్‌యు

**పాడేరు,ఫిబ్రవరి9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లిలో గల ఆశ్రమ బాలుర పాఠశాలలో సుమారు 80 మంది గాను ఫుడ్ పాయిజన్ జరిగి పిల్లలు అస్వస్థతకు గురికావ దానికి కేవలం పాఠశాల లో పనిచేస్తున్నటువంటి వార్డెన్ హెచ్ఎం మరియు ప్రభుత్వ అధికారులే అని గిరిజన విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి బూడిద మాధవరావు డిమాండ్ చేశారు. ప్రధానంగా అల్లూరి జిల్లాలో వరుస మరణాలు వరుస ఫుట్పాయిజన్లు జరుగుతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అదేవిధంగా సంబంధిత విద్యాధికారులు నిర్లక్ష్యం చేయడం వలనే ఈ ఫుడ్ పాయిజన్లు మరణాలు ఎక్కువ సంభవిస్తుందని అదేవిధంగా కేవలం అల్లూరి జిల్లా లో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలోనే ఎక్కువ జరగడం అనేది చాలా బాధాకరమని దీనికి సంబంధించి అనేకమార్లు విద్యాధికారులకు తెలియపరిచినప్పటికీ కనీసం దీని గురించి పట్టించుకోకపోవడం సమస్యకు కారకులైనటువంటి వారిని చర్యలు తీసుకోకపోవడం వల్లనే అల్లూరి జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఎక్కువ మరణాలు ఫుడ్ పాయిజన్లు జరుగు తుందని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు తెలియజేశారు. కావున ఏదైతే మారేడుమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురికావడానికి కారకులైనటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫుడ్ పాయిజన్లు మరణాలు జరగకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మరియు అన్ని పాఠశాలల్లో సక్రమంగా మెనూ అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బూడిద మాధవరావు, మణుగూరు బాబుజి, పార్థసారథి, కుమార్, కిషోర్, అనిల్ పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది పనితీరుపై సమీ జి.కే వీధి ఎంపీడీఓ రమణబాబు

**గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**



మండలంలోని జెర్రేల సచివాలయ కేంద్రం మరియు జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మొండిగెడ్డ గ్రామ సచివాలయాలను సందర్శించిన గూడెం కొత్త వీధి ఎం.పి.డి.ఓ రమణ బాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జర్రెల ప్రాథమిక ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి ఆసుపత్రి సమస్యలను, సేవలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది పని తీరుని తెలుసుకొని రికార్డులను తనికి చేసి సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. దీనిలో భాగం గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యు.ఎఫ్.ఎస్ సర్వే గురించి సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని మరియు ఇతరితర కార్యక్రమాల గురించి తగు సూచనలు జారీ చేయటం జరిగిందన్నారు. మొండిగడ్డ పంచాయతీ సచివాలయాన్ని తనికి నిర్వహించి జర్రెలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులతో ఆసుపత్రి పని తీరుపై అరా తీశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవల బలోపేతానికి సమారిటన్స్ సంస్థ చేయూత

**- రూ. 30 లక్షల విలువైన ఆసుపత్రి సామాగ్రి అందజేత**

**చింతూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుగా అందించటం కోసం సమర్టిన్ స్వచ్ఛంద సేవా సంస్థ సుమారు 30 లక్షల రూపాయల విలువైన ఆసుపత్రికి సంబంధించిన వివిధ పరికరాలు,సామాగ్రిని స్వచ్ఛందంగా చింతూరు ఐటిడిఏ పరిధిలోని ఆసుపత్రులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యొక్క సి ఎస్ అర్ ఫండ్స్ సహకారంతో చింతూరు ఐటీడీఏ పరిధిలోని 10 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చింతూరు కు అవసరమైన సాధారణ మరియు ప్రత్యేక వైద్య పరికరాలు అందించారు.వాటిలో హాస్పిటల్ పడకలు, మెట్రెసులు, ఐవి స్టాండ్లు, బెడ్‌సైడ్ క్యాబినెట్లు, ఔషధాలను భద్రపరచడానికి రిఫ్రిజిరేటర్లు, మందులు అమర్చడానికి షెల్ఫ్‌లు, బీదీ స్టెతస్కోపులు (అన్ని వయస్సులలో గుండె సంబంధిత వ్యాధులను గుర్తించడానికి), థర్మామీటర్లు, ల్యాబ్ పరికరాలు, మీటర్లు (రక్తహీనత పరీక్షల కోసం), హ్యాండ్‌హెల్డ్ అడ్వాన్స్‌డ్ పల్స్ ఆక్సీమీటర్లు, ఎండోస్కోపులు మరియు ఇతర ముఖ్యమైన వైద్య సామగ్రి ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో ఉన్న ఈ ఆరోగ్య కేంద్రాలకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వైద్య సిబ్బంది తెలిపారు. వీటి ద్వారా గ్రామీణ మరియు గిరిజన ప్రజలకు మరింత నాణ్యమైన మరియు సమయానుకూల వైద్య సేవలు అందించగలమని వారు ఆనందం వ్యక్తం చేశారు. సమారిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ గత నాలుగు–ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పనిచేస్తోంది. ముఖ్యంగా చింతూరులో మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ పరికరాల పంపిణీ కార్యక్రమం ఈరోజు దిబీది చింతూరులో నిర్వహించబడింది. కార్యక్రమములో డిప్యూటీ డియంఅండ్‌హెచ్ఓ డా. పుల్లయ్య, డాక్టర్ కోటిరెడ్డి మెధా చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్లు గ్రామీణ సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనువైన ప్రాంతాల్లో మిక్స్డ్ కాఫీ ప్లాంట్స్ ఏర్పాటు

**జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శ్రీమతి తిరుమణి శ్రీపూజ**

**పాడేరుఫిబ్రవరి 9. ప్రభాతవార్త:**



కాఫీ సాగు పెంపొందించ్చడతో పాటు అంతర పంటల పై అవగాహన కల్పిస్తే మంచి పాలితలతో పాటు ఎక్కువ ఆదాయం రైతులకు లభిస్తుందని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో సంబంధిత శాఖ అధికారులతో కాఫీ పంటలకు, అంతర్ పంటల ఉత్పత్తులు పెంపొందించేందుకు కావలసిన ప్రణాళికను రూపొందించుకోవాలని సూచనలు చేశారు. మిక్స్‌డ్ సీడ్ క్రాప్ ఏర్పాటు .. అనుకూలమైన ప్రాంతాలలో కాఫీతో పాటు ఇతర మిశ్రమ పంటలను ప్రోత్సహించడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. కాఫీ తోటల్లో మిరియాలు, పసుపు, లేదా అల్లం వంటి పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలి. నీడ నిచ్చే చెట్లు, కాఫీకి అవసరమైన నీడ కోసం సిల్వర్ ఓక్ వంటి చెట్లను పెంచడం వల్ల భవిష్యత్తులో వాటి ద్వారా కూడా ఆదాయం వస్తుంది. కల్టివేషన్ క్రాఫ్ట్ ద్వారా శిక్షణ, రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం ద్వారా నాణ్యమైన దిగుబడిని సాధించవచ్చునని, క్షేత్రస్థాయి ప్రదర్శనలు వల్ల మోడల్ ఫామ్స్ ఏర్పాటు చేసి, రైతులకు ప్రాసెసింగ్, సేంద్రియ ఎరువుల వినియోగం యాజమాన్యంపై ప్రత్యక్ష శిక్షణ ఇవ్వాలి.సాంకేతిక సహాయంతో పాటు కాఫీ బోర్డు అధికారుల సమన్వయం రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు అందించాన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నా... ఈ ప్రభుత్వానికి పట్టదా.?

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ**

**పాడేరు,ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**



గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోతున్నా కూటమి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రభుత్వాన్ని నిలదీశారు. తాజాగా మారేడుమిల్లి ఆశ్రమ పాఠశాలలో వంద మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై ఇబ్బందులు పడ్డ నేపథ్యంలో సోమవారం ఆమె పాడేరులో తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల పట్ల చులకన భావనతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఏదైనా ఒకసారి ఒక ఘటన జరిగితే భవిష్యత్తులో మళ్లీ అది పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతని గిరిజనుల విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం ఆ విధానాన్ని పాటించడం లేదని ఆమె విమర్శించారు. మన్యం పార్వతీపురం జిల్లా కురుపాం ఆశ్రమ పాఠశాలలో విష ఆహారం తిని ఇద్దరు విద్యార్థులు ప్రాణాల కోల్పోయిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయిందని ఈ విషయంపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ స్థాయిలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై పోరాటం చేసిందన్నారు. ఆ తర్వాత వరుసగా అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం జర్రెల పంచాయతీలోని ఆశ్రమం పాఠశాలలో కూడా విషా ఆహారం తిని అనేకమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు అని తర్వాత కొయ్యూరు మండలంలో కూడా ఇదే పరిస్థితి ఎదురైనా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడంతో దుర్మార్గం అన్నారు. తాజాగా రంపచోడవరం నియోజకవర్గం మారేడుమిల్లి ఆశ్రమ పాఠశాలలో విష ఆహారం తిని వందమందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తరచు ఇదే సంఘటనలు గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గాని గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గానీ ఈ ఘటనలు పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం అన్యాయం అన్నారు. గిరిజనులు అంటే ఇంత చులకన భావన ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలో పారిశుధ్యం పనులు సరిగా చేయకపోవడం తాగునీరు కలుషితం కావడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రభుత్వానికి తెలిసిన అక్కడ పారిశుద్ధం మెరుగుదలకు గాని నీటిని కలుషితం కాకుండా ఏర్పాట్లు చేయకపోవడం వల్ల విద్యార్థులు తరచూ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా గిరిజనుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న వివక్షగా ఆమె అభిమానించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం చూపిస్తున్న వివక్ష వలన ఎంతో భవిష్యత్తును చూడాల్సిన గిరిజన విద్యార్థులు మధ్యలోనే ప్రాణాల కోల్పోవాల్సి వస్తుందని భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి హిందువు ధర్మనిధిలో భాగస్వాములు కావాలి.. సి.హెచ్. విశ్వనాధ్ రెడ్డి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**



ప్రతి హిందూవు ధర్మనిధిలో భాగస్వాములు కావాలని సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం కొమరాపురంలో ధర్మనిది సేకరణ కార్యక్రమంపై అయన మాట్లాడుతూ సంవత్సరానికి ఒక్కసారి ధర్మనిధి రూ.100.లు సేకరణ కార్యక్రమం మహా శివరాత్రి పర్వదినాన మొదలవుతుందని అన్నారు. మార్చి 15 తేదీతో పూర్తి అవుతుందని వెల్లడించారు. ప్రతీ హిందువు యొక్క పూర్తి చిరునామా, గోత్రనామలు సేకరించి ధర్మనిధి కట్టినప్రతి ఒక్కరికి రశీదుని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ధర్మనిదిని ధర్మ కార్యక్రమాలకు సేకరణను సంస్థ చేస్తుందని విశ్వనాథ్ రెడ్డి వివరించారు. ఈకార్యక్రమంలో చోడి శివకృష్ణ, కోసూరి పండబ్బాయి, కొమరాపురం గ్రామస్తులు పాల్గొన్నారు

## గ్రామకంఠం భూములు అక్రమిస్తే ఊరుకోం ..

- ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలకడం తగదు.
- ।కొలతలకు వచ్చిన రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్న గ్రామస్తులు...
- ఏబులం గ్రామకంఠంపై గ్రాస్థులకు తెలియకుండా అజమాయిషీ సేస్తే ఊరుకోము

**గూడెం కొత్తవీధి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**



మండలంలోని రింతాద పంచాయతీ సచివాలయం 2 పరిధిలోని ఏబులం గ్రామంలో గ్రామస్తులకు,గ్రామపెద్దలకు,స్థానిక సర్పంచ్ మరియు పిసా కమిటీ వారి ప్రస్తావన మరియు తీర్మానం లేకుండా ఒరిస్సా నుండి వచ్చిన వలసదారులకు ఏబులం గ్రామ కంఠం భూమిని ఇవ్వాలని స్పందనలో ఎలా ఫిర్యాదు చేస్తారని ఆ ఫిర్యాదుని గ్రామస్తులకు స్థానిక సర్పంచ్ కి, పిసా కమిటీకి సమాచారం ఇవ్వకుండా గ్రామ కంఠం భూమిని పంపకాలు చేసేందుకు తహసీల్దార్ వారి సిబ్బందితో కొలతలు నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బందిని ఏబులం గ్రామస్తులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాకు తెలియకుండా మా గ్రామకంఠం భూమినీ స్వయంగా ఎమ్మార్వో,వీఆర్వో, సర్వేయర్లు అక్రమంగా గ్రామకంఠ భూమిని కొలవటానికి సిద్ధపడ్డారే కానీ కనీస సమాచారం కూడా అందించకుండా గ్రామస్తులకు తెలియకుండా స్పందనలో ఫిర్యాదు చేయడం రెవెన్యూ సిబ్బంది రావడం ఇస్తారాజ్యంగా జరుగుతుందని దీనిపై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని ఏబులం గ్రామస్తులు ఆవేదన చెందారు.గ్రామస్తులు రెవెన్యూ అధికారులను నిలదీస్తుంటే విచారణ చేపట్టకుండా వెనతిరగాల్సిన అవసరమేంటని దీనిపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,సాగిన వీరన్నపాడల్, సాగిన. తిరుపతిరాజు,కంకిపాటి. బాబురావు,కంకిపాటి అప్పారావు,కంకిపాటి నాగరాజు,సాగిన శ్రీరాములు, సాగిన విష్ణుమూర్తి సాగిన రామ్మూర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దీనిపై తాసిల్దార్ వివరణ స్పందనలో వచ్చిన ఫిర్యాదును పరిష్కరించేందుకు నేను గ్రామంలోకి వెళ్ళగా గ్రామస్తులు పూర్తిస్థాయి గ్రామసభ ఏర్పాటు చేసి పూర్తి వివరాలు సేకరించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరాగా గ్రామస్తులతో గ్రామసభ ఏర్పాటు చేసి చర్చించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం అని గూడెం కొత్త వీధి తాసిల్దార్ హెచ్ అన్నాజీ రావు వివరణ ఇచ్చారు.

## ఉత్తమ రైతు పురస్కారం అందుకొన్న గిరిజన రైతు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం కిం ద్ర పంచాయితీ కింద్ర కాలనీ చెందిన గిరిజన రైతు గంపా నాగరాజు ఉత్తమ రైతు పురస్కారాన్ని అందుకొన్నారు. సోమవారం ఉత్తరాఖండ్ లోని పంత్ నగర్ వ్యవసాయ యూనివర్సిటీలో అఖిల భారత పండ్ల తోటలు సమన్వయ వార్షిక సమావేశంలో ఉత్తమ రైతు పురస్కారంతో సత్కరించారని నాగరాజు తెలిపారు. ఈ పురస్కారం గ్రాండ్ నైన్ అరటి సాగులో మంచి ఫలితాలు సాధించినందుకు ఈ అవార్డు లభించిందన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్స్ డా ఫైెష్, డా. ప్రకాశ్ పాటిల్ ఈ పురస్కారాన్ని నాగరాజుకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నన్ను ప్రోత్సహించిన వైయస్సార్ ఉద్యానవనం విశ్వవిద్యాలయం, కొవ్వూరు ప్రాంతీయ ఉద్యానవనం పరిశోధన కేంద్రాలు వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి

**హుకుంపేట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**



ఫిబ్రవరి 12న నిర్వహించనున్న జాతీయ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం హుకుంపేట మండల కేంద్రంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు కరపత్రాలు పంచుతూ సమ్మె ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఆయన కోరారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను కార్మికులుగా గుర్తించి ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలన్నారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని, గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హైడ్రో పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన జీఓలు, ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. పుణ్యవతి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వి. లక్ష్మణ్, మండల కమిటీ సభ్యుడు కె. అప్పారావు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు తయారీలో కల్తీ నెయ్యిపై క్లీన్ చిట్ ఇచ్చినా రాద్ధాంతం ఎందుకు?



బొబ్బిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు తయారీలో గత వైసీపీ ప్రభుత్వం కల్తీ నెయ్యి వాడిందని ఇప్పటి టీడీపీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు అప్పజెప్పి సుప్రీంకోర్టు సైతం కల్తీ జరగలేదని రిపోర్టు ఇచ్చినా టిడిపి జనసేన పదేపదే కల్తీ నెయ్యిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఎస్.వెంకట చిన్నప్ప నాయుడు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ పరిపాలనలో అనేక లోపాలు ఉన్నాయని, దాన్ని సవరించడం పోయి ప్రజలను తప్పుతోవ పట్టే విధంగా కల్తీ నెయ్యి అని పదేపదే చెప్పి ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మంచిది కాదని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దీనిపై ఉన్న శ్రద్ధ మీ పరిపాలనపై చూపాలని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఉన్నప్పుడే జరిగి ఉంటుందని వారన్నారు. దానిపై పూర్తి బాధ్యత టిడిపి ప్రభుత్వందేనని అన్నారు. అనేక సమస్యలు ఉన్న పవన్ కళ్యాణ్ కల్తీ నెయ్యిపై దర్యాప్తు పార్టీ పరంగా వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో తమ్మిరెడ్డి దామోదర్ రావు, మాజీ చైర్మన్ మురళీకృష్ణారావు, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి ఎస్.వేణుగోపాల్ నాయుడు. బొద్దుల సత్యనారాయణ చోడి రమేష్ నాయుడు తదితర పెద్దలు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యసాయి విద్యార్థి

బొబ్బిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :



బొబ్బిలి సత్యసాయి జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థి వాసు డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్ట దంపై కళాశాల కరస్పాండెంట్ సి.అప్పారావు అభినందించారు. దత్తిరాజేరు మండలం చింతలవలస గ్రామానికి చెందిన ఆల్తి వాసు 2019లో కానిస్టేబుల్‌గా, 2022లో గ్రూప్ డి రైల్వేలో ఉద్యోగం సాధించినప్పటికీ సంతృప్తి చెందక ఉద్యోగంలో కూడా చేరలేదు. మొదటగా డిప్యూటీ తహసిల్దార్‌గా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ తెలిపారు. తమ విద్యార్థులను వాసును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



## బొబ్బిలిని పర్యాటక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతాం

బొబ్బిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బొబ్బిలిని పర్యాటకులు ఆకట్టుకునే విధంగా సుందరీకరణ చేస్తామని ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు అన్నారు. బొబ్బిలి తాండ్ర పాపారాయుడు సెంటర్ వీర చరిత్ర కలిగిన బొబ్బిలి తాండ్ర పాపారాయుడు విగ్రహం చుట్టూ ఆధునిక హంగులతో అలంకరణ చేశారు. దీనికి సోమవారం ఎమ్మెల్యే ప్రారంభానికి విచ్చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బొబ్బిలి చరిత్ర స్థిరమైనదని, వీరోచితులైన మా పూర్వీకులను మేము భావితరాలకు తెలియ చెప్పే విధంగా బొబ్బిలి పట్టణంతో పాటు కోట మా తాత హంస విగ్రహాలను ఆహుతులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దే విధంగా నేను కృషి చేస్తానని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్ బాబు, కమీషనర్ ఎం.విజయలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సుంకర సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు. రూ.18.5 లక్షలతో చిన్న బజార్ రోడ్డు నిర్మాణానికి మంజూరైన నిధులతో భూమి పూజ చేశారు. ఎమ్మెల్యేతో పాటు చైర్మన్ కమీషనర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెలగాడ హైమావతి. సుంకర సాయి రమేష్, జి.శ్రీనివాసరావు డి.కిషోర్ కుమార్, ఏఈ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజా రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం రేపు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో శ్రీ గిరిజా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా 10వ తేదీ మంగళవారం ఉదయం 08.00గంలకు శ్రీ సంతోషి మాత ఆలయంలోని శివాలయంలో 108 కలశాల అభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. ఓంకార ఆకృతిలో కలశాలుతో గణపతి పూజ, కలశావాహన,ఆకలశముల జలంతో స్వామి వారికి అభిషేకం జరుగుతుందన్నారు. నక్షత్ర హారతి,మహా మంత్ర పుష్పం కార్యక్రమాలతోపాటు సాయంత్రం 6.30 గంటలకు భస్మాభిషేకం నక్షత్రహారతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొవాలని వారు సూచించారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఈ నెల 12న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘ నాయకులు కోరారు. సోమవారం నెల్లిమర్ల జూట్ మిల్లు ప్రధాన గేటు వద్ద కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడారు. ఏఐటియుసి నాయకుడు మొయిద పాపారావు, సిఐటియు నాయకులు కెల్లంపల్లి రామారావు, ఐఎఫ్టియు నాయకులు నామాల తిరుపతిరావు, ఐ.ఎన్. టి. యు సి నాయకులు కనకల పద్మనాభం తదితరులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చింది అని అన్నారు. అలాగే కార్మికుల రక్త తార్పణతో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం అన్యాయమని అన్నారు. నాలుగు కోడ్స్ ను రద్దు చేయాలని, ఈపీఎఫ్ పింఛన్ 9000 రూపాయిలు ఇవ్వాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కనకల అప్పలనాయుడు, మొయిద ఆదినారాయణ, ఎడ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జరిమానా

నెల్లిమర్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులు లకు పదివేల రూపాయల వంతున జరిమానా విధించినట్లు ఎస్ ఐ బి గణేష్ తెలిపారు. వాహన తనిఖీల్లో భాగంగా మద్యం సేవిస్తూ వాహనాలను నడిపి పట్టుబడిన సారిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి, కొండపేట గ్రామానికి చెందిన మరొక వ్యక్తికి స్పెషల్ జి ఎఫ్ సి ఎం కోర్టు (ఎక్సైజ్)ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు నెల్లిమర్ల ఎస్సై తెలిపారు. రోడ్డు భద్రతలో భాగంగా అందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని మద్యం సేవించి వాహనాన్ని నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు.

**పండుగ కార్యక్రమాలకు అనుమతులు తప్పనిసరి**

మండలంలోని వివిధ గ్రామాల్లో పండగ సమయాల్లో జరిగే కార్యక్రమాలకి అనుమతి తప్పనిసరి అని ఎస్ ఐ గణేష్ తెలిపారు.పండగలు, ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో జరిగే డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రామ్ లు, ఇతర కార్యక్రమాలు, రాజకీయ పార్టీలు నిర్వహించే ధర్నాలకు అనుమతి తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు చేసినా వారిపై కేసులు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. డాన్స్ బేబీ డాన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులు స్టేజ్ చుట్టూ ఎత్తుగా భారీ గేట్లు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, మైక్ పెర్మిషన్ తీసుకోవాలని, అస్లీల నృత్యాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదని, స్టేజి చుట్టూ భారీ గేట్లు ఏర్పాటు చేసిన తర్వాత మాత్రమే డాన్స్ చేయడానికి అనుమతిస్తామని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు.

## ఎం.వి.జి.ఆర్ కళాశాలలో నైపుణ్యం, వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం

విజయనగరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఎం.వి.జి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో 20 రోజుల వ్యవస్థాపకత, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం (ఈఎస్‌డిపి) సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ, కేంద్ర ప్రభుత్వ ర్యాంప్ పథకం ఆధ్వర్యంలో, జేఎన్టీయూ గురజాడ అమలు చేస్తోంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి విజయనగరంలోని జేఎన్టీయూ గురజాడ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథి వి.వి. సుబ్బారావు ప్రసంగిస్తూ, ఉత్తరాంధ్ర యువత, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, వ్యవస్థాపక నైపుణ్యాలను అందించడం ద్వారా సాధికారత కల్పించడానికి ఈ రకమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ప్రపంచ మార్కెట్ను అర్థం చేసుకోవడం, కష్టపడి పని చేసి యువ వ్యవస్థాపకులుగా మారాలని, వ్యవస్థాపకతపై దృష్టి సారించి, ఆవిష్కరణ నైపుణ్యాలను పొందాలని ఆయన విద్యార్థులను కోరారు. ప్రిన్సిపాల్-ఎం.వి.జి.ఆర్ డా. వై.ఎం.సి శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

## అంతర పంటలపై రైతులకు శిక్షణ కార్యక్రమం

రామభద్రపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కొండకెంగువ గ్రామం, రామభద్రపురం మండలంలో మామిడి, జీడి మామిడి, బొప్పాయి రైతులకు పంట సాగు వివరములు, సమగ్ర సస్యరక్షణ చర్యలు పైనా, కోత, కోత అనంతర యాజమాన్య పద్ధతులు, అంతర పంటలపై రైతులకు శిక్షణ కార్యక్రమంను పోలూరు మోహన కృష్ణ, ఉద్యాన అధికారి, రామభద్రపురంలో నిర్వహించినారు. ఎస్.శ్రీనివాస్ రాజు, శాస్త్రవేత్త, కెవి కె, రాస్తం గుంటబయి, పార్వతీపురం మన్యం వారు, రైతులకు మామిడి, జీడి మామిడి, బొప్పాయి పంటల సాగు వివర ములు, అధిక దిగుబడి నిచ్చే పద్ధతులు, పూత, కాయ సీజన్ లో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు, పురు గులు, తెగుళ్ల వివరములను, వాటి నివారణకు పిచికారి చేయాల్సిన మందుల వివరములను, మామిడిలో ఫ్రూట్ కవర్ల వినియోగం వలన ప్రయోజనంల గూర్చి వివరించారు. మోహనకృష్ణ, ఉద్యాన అధికారి, రామభద్రపురం వారు ఆయిల్ ఫాం సాగు వివరములను, రైతుకు చేకూరే ప్రయోజనములు మరియు ఉద్యాన శాఖ ద్వారా అమలగు చేయుచున్న వివిధ రకాల రాయితీ పథకముల గూర్చి రైతులకు తెలియచేశారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో మార్గదర్శి రైతుల ఎంపిక ద్వారా జిల్లాలో కొత్తగా 10,000 ఎకరములలో ఉద్యాన పంటల సాగు తో రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలియచేశారు.50 మందికి పైగా రైతులు పాల్గొని తమ పంటలకు సంబంధించిన సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. తదుపరి క్షేత్ర స్థాయిలో ఉద్యాన పంటలను సందర్శించి రైతులకు పూత, కాత దశలో తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరించటం జరిగింది. గ్రామ పెద్దలు, విహెచ్ఎలు, హైమావతి, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## రాజయోగ మెడిటేషన్ సాధనతో ప్రశాంత జీవనం..

చీపురుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



రాజయోగ మెడిటేషన్ సాధనతో దుర్గానాల ద్వారామై ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని బ్రహ్మకుమారీస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి రాజయోగిని అన్నపూర్ణ దీదీజీ పేర్కొన్నారు. చీపురుపల్లిలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో శివజయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ మనుషులలో పేరుకుపోయిన వికారాలు, వ్యసనాలు, ఒత్తిడి, అశాంతి దుఃఖం దూరం కావాలంటే ఆధ్యాత్మికతతో పాటు సహజ రాజయోగం సాధన చేయాలన్నారు. శివరాత్రి ఆధ్యాత్మిక రహస్యాన్ని వినిపించారు. కేక్ కత్తిరించి, పరమాత్ముని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చీపురుపల్లి బ్రహ్మకుమారిస్ కేంద్రం ఇంచార్జ్ బి కే శాంతి, బ్రహ్మకుమారీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎంఎస్ఎంఈ శిక్షణతో ఉద్యోగ కల్పన స్థాయికి ఎదగాలి

గరివిడి ఫిబ్రవరి,9 ప్రభాతవార్త



విద్యార్థులు సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల శిక్షణ ద్వారా ఉద్యోగాలు పొందడమే కాకుండా ఉద్యోగ కల్పన స్థాయికి ఎదగాలని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ) సంస్థ, జెఎన్‌టియు గురజాడ(విజయనగరం) సంయుక్త ఆధ్వర్యంలో ఇరవై రోజులు పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు శిక్షణ ద్వారా అనేక అంశాలను అవగతం చేసుకోవాలని సూచించారు. ఎం ఎస్ ఎం ఈ ప్రాముఖ్యత ను ఆయన వివరించారు. బ్రెయినోవిజన్ కంపెనీ ట్రైనర్ టి.బాల నాగేంద్ర మాట్లాడుతూ ఆర్థిక స్వాలంబన సాధనకు శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని, రుణాలు, సబ్సిడీ ల వలన చిన్న పరిశ్రమలకు మరింత బలం చేకూరే అవకాశం ఉంటుంది ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, ఎంఎస్ఎంఈ సమన్వయ కర్త ఎం.ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం..ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,ఫిబ్రవరి9, ప్రభాతవార్త



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.సోమవారం ఎస్.కోటలోని కోపరేటివ్ సొసైటీ కార్యాలయంలో ధాన్యం రైతులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.22మంది రైతులకు రెండు లక్షల ఆరువేల ఐదు వందల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,ఎస్.కోట పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## నేడు, రేపు చినగుడిపాలలో పరదేశమ్మ పరస

వేపాడ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త



వేపాడ మండలంలోని చినగుడిపాల గ్రామంలో నేడు, రేపు శ్రీ పరదేశమ్మ అమ్మ వారి తీర్థ మహోత్సవము (పరస) నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సర్పంచ్ భోజంకి రామునాయుడు తెలిపారు.పరస మొదటి రోజైన మంగళవారం తెల్లవారుజాము నుండే గ్రామ దేవతకు పూజలు, అభిషేకాలు వేద పండితులు మంత్రొచ్చారణల మధ్య నిర్వహిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ పరదేశిమాంబ మహిళా కోలాటం, ఐదు గంటలకు డ్యాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.రెండో రోజైన బుధవారం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహిస్తున్నామని విజేతలకు వేలాది రూపాయలు నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆసక్తి గల ఎడ్ల బండ్లు యజమానులు మధ్యాహ్నం మూడు గంటలు లోగా వారి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## జిందాల్ నిర్వాసితులకు న్యాయం జరగాలి..కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి గంగాధర్

శృంగవరపుకోట,ఫిబ్రవరి8, ప్రభాతవార్త..



మండలంలోని బొడ్డవర ప్రాంతం జిందాల్ నిర్వాసితులకు న్యాయం జరగాలని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శెట్టి గంగాధర్ స్వామి తెలిపారు.సోమవారం బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మద్దతు ప్రకటించారు.అనంతరం శెట్టి గంగాధర్ మాట్లాడుతూ గతంలోని నేను 2009లో ఉమ్మడి ఎస్.కోట నియోజకవర్గంలోని నివసించేవాడినని ఇక్కడి పరిస్థితులు జిందాల్ ఏవిధంగా గిరిజనులను మోసం చేసిందో తనకు పూర్తి అవగాహన ఉందని ఆయన తెలిపారు.తరతరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజన భూములు ఆక్రమణలకు గురికావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం,అధికారులు తక్షణమే స్పందించి వారి భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ నిర్వాసితులకు అండగా నిలుస్తుంది అని ఆయన స్పష్టం చేశారు.

## గ్రామ కమిటీలతోనే వైయస్సార్ పార్టీబలోపేతం

దత్తిరాజేరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



గ్రామస్థాయిలో అనుబంధ కమిటీల ద్వారా వైయస్సార్ పార్టీ బలోపేతం అవుతుందని జడ్పీటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి అన్నారు సోమవారం కోమటిపల్లి ఇంగిలాపల్లి గ్రామాల్లో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి డిజిటలైజేషన్ ద్వారా అనుబంధ కమిటీలు పూర్తి చేయాలన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిటీలు మహిళలకు యువతకు విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు ఒక్కొక్క గ్రామం నుండి 78 మంది కమిటీలో ఉండాలన్నారు కమిటీ సభ్యులు కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు తెలియజేయాలి అన్నారు 18 ఏళ్లు నిండిన మహిళలందరూ ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేస్తానని చెప్పి మోసం చేశారనితెలపాలన్నారు 50 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ ఇస్తామని ఎన్నికల ముందు ఆమె ఇచ్చి అమలు చేయలేదని ప్రజలకు తెలియజేయాలన్నారు కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు ఫణీంద్ర యూత్ అధ్యక్షులు దత్తి చిరంజీవి వైసిపి నాయకులు వెంకన్న గ్రామ పెద్దలు డిజిటల్ ఆపరేటర్లు పాల్గొన్నారు

## హిందువుల మనోభావాలు దెబ్బతీయడం అన్యాయం..

**హిందువుల మనోభావాల కోసం వారు మాట్లాడటం సిగ్గు చేటు.. చేసిందే తప్పు.. దాన్ని సమర్థించుకుంటారా?**

**తెదేపా జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున..**

చీపురుపల్లి , ఫిబ్రవరి 9 ప్రభాతవార్త..



హిందువుల మనోభావాల కోసం వైకాపా నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున విమర్శించారు. సోమవారం నాడు ఆయన చీపురుపల్లి విలేకరులతో మాట్లాడారు.కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసిపి నాయకులు వ్యాఖ్యాలను నాగా ర్జున తీవ్రంగా ఖండించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సుమారు 300 హిందూ దేవతల ఆల యాలను కూల్చేసిన విషయాన్ని, రథాన్ని తగలబెట్టిన ఘటనను మరిచిపోయారా? అని ప్రశ్నించారు. హిందు వుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని విగ్రహ శిరచ్ఛేదనం చేసిన వైకాపా వారికి.. శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ చేయడం పెద్ద విషయం కాదని పేర్కొన్నారు. ఈ విషయాలను వైకాపా నాయకులకు గుర్తు లేకపోయినా.. హిందువులు ఎప్పటికీ మరచి పోరని స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో వెంకటేశ్వర స్వామికి ఎన్నో ఘోర అపచారాలు జరిగాయని.. భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని నాగార్జున తెలిపారు. చుక్క పాలు లేకుండా మొత్తం రసాయనాలతో నెయ్యి కాని నెయ్యితో లడ్డూలను తయారు చేశారని.. భక్తుల మనోభావాలు, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని పేర్కొన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్లకు పైగా శ్రీవారి లడ్డూలు తయారుచేసి మహాపాపానికి పాల్పడ్డారని తెలిపారు. 2020లో ఎటువంటి అధ్యయనం, శాస్త్రీయత లేకుండా టెండర్ కండిషన్లు మార్చారని సిట్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 2019-24 మధ్య టీటీడీలో టెండర్ నిబంధనలను వైసీపీ ముఖ్యుల సిఫారసులతో అక్రమాలకు అనుగుణంగా ఉండడానికి నిబంధనలు ఇష్టాను సారంగా మార్చారని తెలిపారు. ఆ సడలింపులే అర్హత లేని మోసపూరిత సరఫరాదారులకు రాజమార్గం చూపించిందని పేర్కొన్నారు. కల్తీ నిజమే అని ఎన్.సి.ఆర్.టి.ఐ నివేదిక కూడా ఇచ్చిందని, వైకాపా ప్రభుత్వ దోపిడీకి అడ్డం రాకుండా నివేదికను తొక్కిపెట్టిందన్న విషయాన్ని సిట్ నివేదిక స్పష్టం చేసిందని గుర్తు చేశారు. "టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు. కల్తీకి రహదారి నిర్మించారు. తిరుమలను అక్రమాల పుట్టగా మార్చుకున్నారు. విచిత్ర కంపెనీలతో ఎటువంటి లోతు విచారణ జరపకుండా టెండర్లు కట్టబెట్టారు. అర్హత లేకపోయినా భారీ ఎత్తున టెండర్ కట్టబెట్టారు. ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల స్వామివారి నిధుల దుర్వినియోగం చేశారు. భక్తుల విశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీసిన ఈ మోసానికి ఎవరు జవాబుదారీ? ఈ విషయాలను జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఎందుకు ప్రస్తావించడం లేదు?" అని ప్రశ్నించారు. నెయ్యిని కల్తీ చేయడానికి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని తెలిపారు. టెండర్ నిబంధనల సడలింపుపై సుబ్బారెడ్డి సోయలేకుండా సంతకం చేశారా? అని ప్రశ్నించారు. 16.07.2024, 23.07.2024న ఎన్డీడీబీ టీటీడీకి ఇచ్చిన నివేదికలో జంతు కొవ్వు కలిసిందన్న విషయాన్ని కూడా పొందుపరిచారని గుర్తు చేశారు. జగన్ పాలన ఐదేళ్లలో స్వామి వారి లడ్డూ, అన్న ప్రసాదం నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆ పరిస్థితిని మార్చామని తెలిపారు. చేసిన తప్పునకు వైకాపా నాయకులు పశ్చాత్తాపం చెంది.. వెంకటేశ్వర స్వామికి, హిందువులకు క్షమాపణ కోరాలని నాగార్జున హితవు పలికారు.

**విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25**

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం బైక్ ర్యాలీ

సాలూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక సార్వత్రిక సమ్మెకు ఉద్యోగులు,మేధావులు,రైతులు అందరూ మద్దతు ఇవ్వాలని సిఐటియు కోరింది. అందులో భాగంగా జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీని కార్మికులు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతు దేశంలో అణగారిన వర్గాలు గొంతు నొక్కే విధంగా లేబర్ చట్టాలమార్పు జరిగిందన్నారు.అలాగే దోపిడీదారులకు అనుకూలంగా చట్టాలు తయారు చేసినప్పుడు కార్మిక వర్గానికి ముందున్నమార్గం పోరాటమే అవుతుందన్నని క్లారిటీ ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం, కూటమి సర్కార్ చరిత్రను గుర్తు చేసుకోవాలన్నారు.అంతేకాకుండా కార్మికులకు రక్షణ చట్టాలు తేవాల్సిన పాలకులు వారిని కట్టు బానిసలుగా మార్చాలని చూస్తున్నారని పలు సమస్యలు స్పష్టం చేసారు.నాయకులు రవి,శంకర్, వెంకన్న,రాముడు,పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమన్యాయం పాటించకుంటే పోరాటం తప్పదు

మక్కువ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మక్కువ మండల కేంద్రంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో సమన్యాయం పాటించాలని, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, వ్యాపారాలు దెబ్బతింటున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండ్ చేస్తూ మక్కువ తహసిల్దార్ భరత్ కుమార్ కు సిపిఎం పార్టీ నాయకులు కోల్లిగంగునాయుడు, ఎన్ వై నాయుడు మెమోరాండం ఇచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ మక్కువ మండల కేంద్రంలో మజ్జి గౌరమ్మ గుడి దగ్గర నుండి బ్రిడ్జి వరకు సుమారు 1.8 కిలోమీటర్లు రహదారికి 2. 65 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని మంత్రి సంధ్యారాణి శంకుస్థాపన చేశారని మక్కువ రోడ్డు అభివృద్ధి పనులు చేస్తున్నందుకు అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. అదే సందర్భంలో రోడ్డు వెడల్పులో సమన్యాయం పాటించాలని కోరారు, మక్కువ చెముడు రోడ్డు సెంటర్ నుండి బ్రిడ్జి వరకు 1974లో 100 అడుగుల మేర భూసేకరణ చేశారని ఈ స్థలాలను పెత్తందారుల ఆక్రమించారని మొదట 100 అడుగులు వెడల్పు చేస్తామన్న ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిడి లొంగి పక్షపాత ధోరణితో 80అడుగులకు తగ్గించారని అన్నారు. ఒక్కోచోట ఒక్కోలాగా కొలతలు కొలిచి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. అధికార పార్టీ నాయకులు తమ ఇష్టానుసారం చేయకుండా మక్కువ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో సమన్యాయం పాటించాలని, ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మక్కువ ప్రధాన రహదారికి ఆనుకొని బైరిసాగరం చెరువు ఇప్పటికే పెత్తందారుల ఆక్రమణకు గురైందని ఆక్రమణలను తొలగించి ఆ స్థలాల్లో చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఉచితంగా ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితులకు న్యాయం చేయక పోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని హెచ్చరించారు.సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు పాల్గొన్నారు.

## డీపట్టా భూముల ఆక్రమలు అరికట్టాలి..ఆదివాసీ సంఘం డిమాండ్



శృంగవరపుకోట,ఫిబ్రవరి9,ప్రభాతవార్త

మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ కాపుసోంపురం గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వం పేదలకు కేటాయించిన డీపట్టా భూముల్లో జరుగుతున్న ఆక్రమాలు అరికట్టాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేశారు.సోమవారం పలువురు గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ గత యాభై ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న డీపట్టా భూములు అన్యాక్రాంతానికి గురి అవుతున్నాయని కొనుగోలు అమ్మకాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా సర్వే నెంబర్ 8,11లలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు భూములు ఆక్రమించుకున్నట్లు తెలిసిందని తెలిపారు.గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని ఆరోపించారు. డీపట్టా భూముల్లో వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని లేకపోతే పోరాటం చేస్తామని గిరిజన సంఘం నాయకులు హెచ్చరించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మక్కువ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



మక్కువ మండలం కోన గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా మరియు స్త్రీ శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంజూరు చేయించిన 80 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు మరియు కాలువలు పనులకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి:సీఐ వీఎన్ మూర్తి

శృంగవరపుకోట,ఫిబ్రవరి9ప్రభాతవార్త..



సైబర్ నేరాలు పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ వీఎన్ మూర్తి తెలిపారు.సోమవారం ఎస్.కోటలోని వివేకానంద కళాశాల,ఎస్సీ ఎస్టీ హాస్టళ్లలో సైబర్ నేరాలు తదితర అంశాలపై సీఐ విద్యార్థులతో సమావేశ కార్యక్రమం నిర్వహించారు.ప్రతీ కళాశాల, హాస్టల్ తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు వెంటనే ఏర్పాటు చేయాలని యాజమాన్యానికి సూచించారు.అలాగే కళాశాల,హాస్టల్లో సమస్యలు ఎదురైతే ఎలా స్పందించాలో సీఐ వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సాలూరు ఎక్సైజ్ ఆఫీస్ విజిట్ : అసిస్టెంట్ కమీషనర్

సాలూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయాన్ని అసి స్టెంట్ కమీషనర్ పి.రామచంద్రరావు తనిఖీలు నిర్వహిం చారని సీఐ దాస్ స్థానిక విలేకరులకు తెలిపారు.సోమవారం ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం విజిట్‌లో భాగంగా ఆఫీస్ రికార్డులను పరిశీలించారన్నారు.అలాగే అన్నిసవ్యంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారని ఇంకా కొన్ని డిపార్ట్మెంట్‌కు సంబంధించి ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చారని ఎక్సైజ్ సీఐ దాస్ క్లారిటీ ఇచ్చారు. పట్టణ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి తో ఆటలా.. దాని పర్యవసానం ఉంటుంది : శత్రుచర్ల పరీక్షితరాజు



కురుపాం, ఫిబ్రవరి9 ప్రభాతవార్త.

శ్రీవారితో ఆట్లాడుతూన్న కోటము ప్రభుత్వానికి పర్యవసము ఎలా ఉంటుందో ఆ వెంకటేశ్వరుడు కూటమి ప్రభుత్వానికి చూపిస్తాడని పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్ అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు, ప్రజలు ఆ ముగ్గురును ఛీ కొడుతున్నా వారికి ఏమాత్రం సిగ్గనిపించడం లేదు. శ్రీవారి లడ్డు వివాదానికి ఆజ్యం పోస్తున్న కూటమికి ఆత్మాభిమానం లేదని పరీక్షిరాజ్ అన్నారు. సోమవారం చినమేరంగి తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వ పాలన పూర్తిగా ఫెయిల్ అయిందని హింసాత్మక ఘటనలతో రాష్ట్రం అధోగతి పాలన పట్టిస్తున్న పరిస్థితుల్లో ప్రజలంతా ఛీ కొడు తున్నాన్నారు. ఇదే అదునుగా చంద్రబాబు నాయుడు తిరుపతి తిరుమల దేవస్థానం లడ్డు ప్రసాదం విష యంలో అనేక అబద్ధాలు ఆడుతూ డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరలేపారు న్నారు. శ్రీవారి లడ్డులో ఎలాంటి యాని మల్ ఫేట్ లేదని సిట్, సిబిఐ, ఎన్డిడిబి, ఎన్డిఆర్ఐ నివేదికలను ఇచ్చినా కేవల వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో శ్రీవారి లడ్డుకు వాడుతున్న నెయ్యిలో గొడ్డు, పంది కొవ్వు కల్తీ జరిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,అప్పటి తిరుపతి దేవస్థానం చైర్మన్గా వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఈ కల్తీకు సూత్రధారులని తప్పుడు ప్రచారంతో యావత్ ప్రపంచంలో హిందువులను, శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారనిన్నారు. మండల కన్వీనర్ కోట రమేష్, జెడ్పిటిసి సభ్యురాలు శశికళ, వైస్ ఎంపీపీ సంపత్ కుమార్, బలగ వెంకటరమణ, లోలుగ నారాయణరావు, కృష్ణ, రామకృష్ణ, పాపారావు ,రవి,అల్లు రవణమ్మ, ఈశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

పాచి పెంట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు ప్రభుత్వం అమలు చేయడం కార్మిక వర్గానికి చాలా నష్టం వాటిల్లుతుందని తక్షణమే లేబర్ కోడ్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన వీఆర్ఏ సమస్యలను ప్రభుత్వంఅమలు చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని అర్హులు అందరికీ వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని, కోరారు. వి ఆర్ ఏ సంఘం జిల్లా నాయకులు. పెంట అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు తహసీల్దార్ రవికి సోమవారం అందజేశారు. పై సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరిగిన సార్వత్రిక సమ్మెను విజయవంతం అందరూ కదలాలని తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## మహాశివరాత్రి సందర్భంగా బల ప్రదర్శన పోటీలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార



సంతబొమ్మాళి మండలం పాలతలగాం పంచాయతీ శ్రీ కృష్ణాపురం (వానవానిపేట)లో వెలసి ఉన్న శ్రీ పార్వతి పరమేశ్వరుల ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 15వ తేదీన ఆహ్వానిత బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయం నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడుపురాయి తీతపుసంగిడి వెయిట్ లిఫ్టింగ్ (బంపర్స్) ఉలవల బస్తాలు ఎత్తుట పోటీలు ఉంటాయన్నారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన వారికి ఫస్ట్ ప్రైజ్ 5వేలు రూపాయలు సీల్డ్, సెకెండ్ ప్రైజ్ 3వేలు రూపాయలు షీల్డ్, మూడవ బహుమతి 2వేలు రూపాయలు షీల్డ్ అందజేస్తామన్నారు. తీతసంగిడి పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.3వేలు, రెండవ బహుమతి రూ.2వేలు, మూడవ బహుమతి వెయ్యి రూపాయలు షీల్డు అందజేయడం జరుగుతుందన్నారు. ఈడుపురాయి పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3వేలు, రెండవ బహుమతి రూ.2 వేలు, మూడవ బహుమతి వెయ్యి రూపాయలు షీల్డు అందజేస్తామన్నారు. ఉలవలు బస్తాలు పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.3 వేలు, రెండవ బహుమతి రూ.2 వేలు, 3వ బహుమతి వెయ్యి రూపాయలు షీల్డు అందజేస్తామన్నారు. 8106713979, 9441943196 నంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## కొరసవాడలో ఉచిత మెగా వైద్య శిబిరం

పాతపట్నం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



మండలంలోని కొరసవాడ గ్రామంలో సత్యశ్రీ మెడికల్ సెంటర్ నిర్వాహకులు మొర్రి రామకృష్ణ, మద్దు పార్వతీశం, మొర్రి మధు ఆధ్వర్యంలో శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు కోట బాలసూర్య ప్రకాష్, శిష్టు మనోజ్ కుమార్‌లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఈసీజీ, మరియు టుడీ ఈకో వంటి పరీక్షలను ఉచితంగా చేసి, అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 200 మందికి పైగా ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజలకు వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొరసవాడ ఎంపీటీసీ గణపతి సుగుణ, కాగువాడ ఎంపీటీసీ ప్రతినిధి అమర రమణ, కాగువాడ వైస్ సర్పంచ్ గణపతి మధుబాబు, మంచు కృష్ణారావు, అనకాపల్లి అప్పారావు, కనకల రమేష్, వైద్యులు కోటేశ్వరరావు, కోఆర్డినేటర్ పి చంద్రశేఖర్, టి.నీలవేణి, కే.ప్రశాంతి, యమున, పిఆర్ఓ సంతోష్ కుమార్, సిబ్బంది బాబీ, సత్యశ్రీ మెడికల్ సెంటర్ నిర్వాహకులు, తదితర ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నమ్మకద్రోహం షార్ట్ ఫిలింకు ద్వితీయ బహుమతి

కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:




కంచిలి మండలం కత్తివరం గ్రామానికి చెందిన కథ రచయిత దర్శకత్వం వహించిన బెందాళం రాజేష్ నిర్మించిన నమ్మకద్రోహం షార్ట్ ఫిలింకు ద్వితీయ బహుమతితో పాటు ఫిలింలో నటించిన బెస్ట్ హీరోయిన్ అవార్డు కూడా లభించింది. ఆదివారం శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో పీకే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్వహించిన సిక్కోలు షార్ట్ ఫిలిమ్స్ మహోత్సవంలో నమ్మకద్రోహం షార్ట్ ఫిలింకు బెస్ట్ షార్ట్ ఫిలింతో పాటు ఫిలింలో నటించిన హీరోయిన్‌కు బెస్ట్ హీరోయిన్ అవార్డు కూడా లభించింది. ఈ అవార్డును బార్బరిక్ సినిమా డైరెక్టర్ మరియు ప్రముఖ నవలా రచయిత అడ్డాడ అప్పలనాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. నరసన్నపేట మొదటి బహుమతి శ్రీకాకుళం తృతీయ బహుమతి పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్‌కు గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

పాతపట్నం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలంలో పలు కుటుంబాలకు చెందిన వారు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి సిఎంఆర్ఎఫ్ నుండి ఆ కుటుంబాలకు 4,16,920 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. కొత్తూరు మండలం నివగాం గ్రామానికి చెందిన టంకాల శ్రీనివాసరావుకి 81 వేలు, నేరడి గ్రామానికి చెందిన మామిడి ఉమామహేశ్వరరావుకి 40 వేలు, మెట్టూరు 3 (ఆర్ అండ్ ఆర్) గ్రామానికి చెందిన లోతుగెడ్డ లక్ష్మణరావుకి 32,900 రూపాయలు, కిమిడి శశమ్మకి 40 వేలు, కుంటిభద్ర గ్రామానికి చెందిన దుబ కృష్ణకి 95,837 రూపాయిలు, కర్లెమ్మ (ఆర్ అండ్ ఆర్) గ్రామనికి చెందిన గుడ్ల అశోక్ కుమార్‌కి 40 వేలు, పతివాడ దమయంతికి 87,183 రూపాయిల చెక్‌లను ఎమ్మెల్యే గోవిందరావు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.4 లక్షలు విరాళం

పాతపట్నం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ అభివృద్ధికి ముందుండి నడిపిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావును ఆదర్శంగా తీసుకుని అమ్మవారి భక్తులు పర్లాకిమిడికి చెందిన నక్క ఆంజనేయులు, పాతపట్నంకు చెందిన బోను సంతోష్ లు ఇద్దరు కలిసి ఆలయ ప్రాంగణంలో అదనపు స్నానపు గదులు మరియు మరుగుదొడ్ల నిర్మాణం కొరకు సుమారు 4 లక్షలు రూపాయలు విరాళంగా సోమవారం ప్రకటించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధిలో తాము కూడా పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని భక్తులు నక్క ఆంజ నేయులు, బోను సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి, అమ్మవారి సేవలో పాలు పంచుకోవాలని కోరారు. అలాగే దాతలు నక్క ఆంజనేయులు, బోను సంతోష్‌లకు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ మధుబాబు, ఆర్.చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా 33 కెవి విద్యుత్ స్తంభాలు

రైతుల సేద్యానికి అడ్డంకిగా మారిన స్తంభాలు ..వేరే చోటుకు మార్చాలంటూ వెంకంపేట రైతులు విజ్ఞప్తి

వీరఘట్టం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండలంలోని యు.వెంకంపేట గ్రామం జంక్షన్ సమీపంలోని మరియగిరి వద్ద 33 కెవి విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. ఈ స్తంభాలు వాలిపోయి కూలేందుకు సిద్ధంగా ప్రమాదకరంగా ఉన్నాయి. వీటివల్ల రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పొలాలకు వెళ్లాలంటే మీరు భయపడుతున్నారు. గాలులకు ఏ వైరు తెగుతుందో, ఏ స్తంభం కూలుతుందో అనే భయంతో రైతులకు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. అంతేకాకుండా రైతుల పొలాల మధ్యలో ఈ స్తంభాలు, లైన్లు ఉండడంతో సేద్యం చేసేందుకు కూడా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీని కారణంగా పంటలు దిగుబడి తగ్గి ఆర్థికంగా కూడా వారు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు నష్టాలు కలిగిస్తున్న ఈ స్తంభాలను తక్షణమే వేరే చోటికి మార్పు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలన చేసి తమకు భయాందోళనలు తీర్చడంతో పాటు, పంట సాగు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## చదువులో వెనుకబడిన బాలికలకు ప్రత్యేక వసతి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :



చదువుల్లో వెనుకబడిన 10వ తరగతి బాలికలకు స్థానిక కెజీబీవి పాఠశాలలో ప్రత్యేక వసతి కల్పిస్తున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం పాఠశాలను మండల విద్యాశాఖాధికారి 2 డి.గోవిందరావుతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 30 రోజులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా వారి ఈ పరిశీలన జరిపారు. అయితే టెక్కలి, కోటబొమ్మాళి మండలాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన 10 మంది విద్యార్థులకు గుర్తించగా ఆరుగురు విద్యార్థులు మాత్రమే కెజీబీవి పాఠశాలలో ఉండేందుకు అంగీకరించారని వారు తెలిపారు.

## బంగారు తల్లి గ్రామ దేవత ఉత్సవాలకు తెట్టంగి సిద్ధం

వీరఘట్టం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

మండలంలోని తెట్టంగి గ్రామంలోని బంగారు తల్లి గ్రామ దేవత ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు సిద్ధమయ్యారు. పార్టీలకతీతంగా వారంతా ఒక దగ్గర వేదికగా ఏర్పడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు. ఈనెల 14వ తేదీన ఉత్సవాలను నిర్వహించేందుకు గ్రామంలో చాటింపు వేస్తారు. 23వ తేదీన గ్రామ దేవతను అమ్మవారి ఆలయము నుండి గ్రామంలోని సావిడికి తీసుకువస్తారు .అలాగే ఈనెల 25 నుండి మార్చి 10వ తేదీ వరకు ప్రతిరోజు ఘటాలతో వీధుల్లో తిరుగుతూ తమ భక్తి భావాలను చాటుకుంటారు. ఉత్సవాలకు చివరిరోజైనా మార్చి 10వ తేదీన ఎంతో ఘనంగా, అత్యంత వైభవంగా చిరుమానోత్సవాన్ని నిర్వహించేందుకు గ్రామ పెద్దలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే 25 నుండి మార్చి 10వ తేదీ వరకు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి భక్తులను కనువిందు చేయనున్నారు. ఈ ప్రాంతంలో తెట్టింగిలోని బంగారు తల్లి గ్రామ దేవత ఎంతో ప్రసిద్ధ గాంచిన తల్లి. ఈ తల్లిని ఆ గ్రామంలో అప్పట్లో పర్యటించిన సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఆలయానికి వెళ్లి బంగారమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ గ్రామ దేవత ఎంతో శక్తి గల, మహిమగల ఆరాధ్య దైవంగా, ఈ ప్రాంత ప్రజలకు కొండంత నమ్మకం. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అనునిత్యం గ్రామదేవతకు మొక్కులు చెల్లిస్తూ ఉంటారు భక్తులు.

## రబీ సాగులో రైతులకు ఎరువులు భారం

సీతంపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సీతంపేట మండలంలో రైతులు రబి సాగులో వేరుశనగ వరి మొక్కజొన్న రాగి వంటి పంటలను పండిస్తున్నప్పటికీ వీటికి అవసరమైన ఎరువులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో లేకపోవడంతో అధిక ధరలకు బయట మార్కెట్లో కొనుగోలు చేయవలసిన పరిస్థితి నెలకొంది. దీంతో ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో 500 ఎకరాలకు పైగా రబీ సాగు నిర్వహిస్తున్నారు. వీటికి అవసరమైన యూరియా అందుబాటులో లేకపోవడం మూలంగా కొత్తూరు పాలకొండ ప్రాంతాలకు వెళ్లి యూరియా కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు నిరాశ చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎరువులు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రాయ్‌పూర్, బిలాయ్‌లో వెల్లివిరిసిన తెలుగుదనం

### కళింగ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆమదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



కళింగం అంటే కేవలం ఒక ప్రాంతానికో, కులానికో పరిమితమైనది కాదని అది ఒక గొప్ప జాతిని ఆ మూలాలున్న వారంతా ఎక్కడున్నా ఒక్కటే అని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నిర్వహించిన కళింగ ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. ఛత్తీస్‌గఢ్ తెలుగు వెల్ఫేర్ సొసైటీ, ఆంధ్రా సంఘం మరియు కళింగ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో రాయ్‌పూర్, బిలాయ్ కేంద్రాలుగా జరిగిన ఈ వేడుకలు తెలుగువారి ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ స్థానిక తెలుగు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు రవికుమార్ మాట్లాడుతూ, తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈ ఆత్మీయతను మరువలేనని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ సాంకేతికత భవిష్యత్తులో అమరావతి ప్రపంచంలోనే తొలిసారిగా రాబోతున్న క్వాంటం కంప్యూటర్ భవిష్యత్తులో రానున్న ఐటీ రంగంలో యువతకు 35 లక్షల ఉద్యోగాలు కల్పన ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చత్తీస్‌ఘడ్ తెలుగు వెల్ఫేర్ సొసైటీ, ఆంధ్ర సంఘం, మరియు కళింగ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో రాయిపూర్, భిలాయ్ కేంద్రాలుగా జరిగిన ఈ వేడుకలు తెలుగువారి ఐక్యతకు నిదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గౌరీ శంకర్, రాయపూర్ కళింగ సంఘం అధ్యక్షుడు సనపల జగదీశ్వరరావు, కళింగ సంఘం ప్రధాన కార్యదర్శి హిమగిరి, ఆంధ్ర సంఘం అధ్యక్షులు జి.స్వామి, టి డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు టి గోపి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం, అనంతరం అయ్యప్ప కమిటీ, రాయపూర్ మత కమిటీ పెద్దలు ఎమ్మెల్యే రవికుమార్ కు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ లు మరియు స్థానిక కాలింగ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు, తెలుగు సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచదామక్షేత్రంలో 14 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త) :



మండలంలో గల చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో గల శ్రీ పంచధామక్షేత్రంలో ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు తతీయ శ్రీ మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపకుడు ఉప్పాడ కనకరాజు సోమవారం తెలిపారు. ఈ మూడు రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలతో స్పటిక లింగ అభిషేకం, అనుష్టానం నీరాజనంతో పాటు రుద్రాభిషేకం, భిష్మాభిషేకం, లింగోర్భవము నిర్వహించటం జరుగుతుందన్నారు. అలాగే ఆదివారం మధ్యాహ్నం మహా అన్నసంతర్పణ జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని భక్తులు సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు.

## సాగునీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయం చూపించండి

ఆమదాలవలస, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)



చింతలపేట, తురకపేట గ్రామాల మధ్య ఉన్న పురాతన రహదారి (గోర్జీ) బాగు చేసి పక్కా రహదారి వేసేందుకు పాలకులు, అధికారులు ముందుకు వచ్చి పనులు చేపడుతున్నారని పనులు చేపట్టడం ఆనందమే అయినప్పటికీ సాగునీరు వెళ్ళేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని పరిసర ప్రాంత రైతులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్లగా వర్షాధార, చెరువుల ఆధారంగా వ్యవసాయ సాగు చేస్తున్న రైతులు మాటేమిటిని దండేవలస, చింతలపేట గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న పురాతన గోర్జిను బీటీ రహదారిగా మార్చేందుకు అధికారులు ఇటీవల పనులు ప్రారంభించారు. ఈ గోర్జి మీదుగా ఎన్నో ఏళ్లగా చెరువుల నుండి వచ్చే నీరు పొలాలకు చేరుతుంది. ఎన్నో సంవత్సరాలుగా గోర్జి రైతులకు సాగునీటి కాలువగా మారింది. నేడు కప్పేసి రోడ్డు వేయడంతో సాగునీరు ఎలా వెళ్తుందని రైతుల ప్రశ్నిస్తున్నారు. చెరువులు నీరు పొలాలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు ఒక ప్రకటన పత్రికలకు అందజేశారు. నాలుగు చెరువుల నుండి నీరు పొలాలకు చేరుతుందని చెప్పారు. సాగునీరు వెళ్లేందుకు ప్రత్యామ్నయం చూపకుండా రోడ్డు వేస్తున్నారని, రైతులను నష్టపరిచి రోడ్డు వేయడం మంచిదేనా అంటూ ప్రశ్నిస్తున్నారు..? పాలకులు, అధికారులు స్థానిక రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సాగునీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని రోడ్డు పనులు చేపడుతున్న వారిని ప్రశ్నిస్తే తామంతా పనులకు వచ్చామని సంబంధిత అధికారులకు ప్రశ్నించాలని చెబుతున్నారని, అధికారులు జాడ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు, పాలకులు స్పందించి సాగునీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కొత్త కీటక నాశిని టకాయ్ విడుదల

అరసవిల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

భారత్‌లోని ప్రముఖ వైవిధ్య భరితమైన అగ్రి బిజినెస్ సంస్థలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్‌ని విడుదల చేసింది. జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనిని నాట్లు వేసిన 15 నుంచి 30 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 40 నుంచి 60 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ ప్రతినిధి సునీల్ కటారియా చెప్పారు. మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉందన్నారు.

## శిధిలావస్థలో ఇద్దివానిపాలెం బ్రిడ్జి గ్రీవెన్స్‌లో కలెక్టర్ కార్యాలయానికి వినతిపత్రం

కవిటి, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)



ఇద్దివానిపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై సోమవారం నాడు ఇద్దివానిపాలెం గ్రామానికి చెందిన వారధి పురుషోత్తంతో పాటు పలువురు యువకులు కలెక్టర్ కార్యాలయం చేరి డిపిఓ సౌజన్య భారతికి వినతిపత్రం అందించారు. తమ గ్రామానికి ప్రధాన రహదారి ఎందరో పాదచారులకు వాహనదారులకు ప్రధాన రహదారిగా ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందని పరిస్థితిపై ఆమెకు వివరించారు. తక్షణమే ఈ బ్రిడ్జి పనులకు మరమ్మతులు చేపట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సహకారం అందించాలని వారంతా ముక్తకంఠంతో కోరారు.

## ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం... ఊరి బడిని కాపాడుకుందాం

వీరఘట్టం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



బడి మనుగడ కోసం యుటిఎఫ్ చేస్తున్న దశల వారీ పోరాటంలో భాగంగా సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో ఊరి బడిని కాపాడుకుందాం పోస్టర్లను ఆవిష్కరించారు. బడి కోసం... బడి మనుగుడి కోసం... అందరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడిలోనే చేర్పించే విధంగా ఇందుకు తల్లిదండ్రులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.ఎస్.రాజకుమారి, జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు, రాష్ట్ర సాంస్కృతి కమిటీ సభ్యులు కొండపల్లి గౌరునాయుడు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.మహేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కురమాన గోవిందరావు, బోనంగి దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఎ.స్వామిబాబు, ఎస్.విశాలాక్షి, పి.కృష్ణమూర్తినాయుడు, బి.వాసుదేవరావు, వి.అన్నాజీ రావు, కె.పి.నాగమణి, కె.ప్రమీల రాణి, వి.నరసింగరావు, ఆర్.దివాకర్, ఉపాధ్యాయులు ఎ.సూర్యనారాయణ, బి.ఎం.గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి నియోజకవర్గస్థాయి సమీక్ష

వీరఘట్టం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

మండలంలోని విక్రమపురం గ్రామంలోని బిజెపి నాయకులు, గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్ నివాస గృహ సమీపంలో మంగళవారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన పాలకొండ నియోజకవర్గం బిజెపి పార్టీ సమీక్షను నిర్వహించనున్నారు. ఈ పార్టీ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వీరఘట్టం, పాలకొండ, సీతంపేట, భామిని మండలాల నుండి నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## రజత పతక విజేత గార అవంతికను అభినందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత విద్యార్థులు తలుచుకుంటే అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటగలరని మండలంలోని లాబర గ్రామానికి చెందిన గార అవంతిక నిరూపించింది. ఇటీవల జరిగిన 9వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్2026 పోటీల్లో (అండర్ 15, 43 కిలోల విభాగం) అవంతిక అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అవంతికను, ఆమె కోచ్ ఎన్.సోనియాను సన్మానించి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్ ) అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెళియాపుట్టి కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న అవంతిక, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా మరియు రాష్ట్ర గౌరవాన్ని ఇనుమడింపజేసిందని కొనియాడారు. కఠిన సాధన ఉంటే అసాధారణ విజయాలు సాధించవచ్చని, భవిష్యత్తులో అవంతిక మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కోచ్ ఎన్.సోనియా మాట్లాడుతూ ప్రముఖ నటుడు యూఎస్‌కే ఇండియా కరాటే చైర్మన్ డాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా అవంతిక పత కాన్ని అందుకోవడం గర్వకారణమన్నారు. క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే ఎంజీ ఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అవంతిక విజయంతో లాబర గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు అవంతికకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిరుపతి లడ్డుపై వైసీపీ రాజకీయం మాని క్షమాపణ చెప్పాలి

### కూటమి నాయకులు డిమాండ్

వీరఘట్టం, మార్చి 9 ప్రభాతవార్త:



హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి లడ్డుపై వైసిపి పార్టీ ఇకనైనా రాజకీయం మాని, హిందువులకు క్షమాపణ చెప్పాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణలు డిమాండ్ చేశారు. తిరుపతి లడ్డులో నెయ్యి కల్తీ జరిగిందని సిబిఐ నేతృత్వంలో సిట్ తేల్చినప్పటికీ వైసీపీ ఇంకా ఈ అంశాన్ని రాజకీయం చేస్తుందని అన్నారు. సాక్షాత్తు టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని అయినప్పటికీ జగన్ తమ పార్టీ శ్రేణులతో కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేయిస్తున్నారని అవి మానుకోవాలని వారు అన్నారు. ప్రజలు మీ పనికిమాలిన రాజకీయాలు గమనిస్తున్నారని, మీకు వచ్చిన 11 కాస్తా సింగిల్ డిజిట్‌కి పరిమితమయ్యే విధంగా భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని వైసీపీ నాయకత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్ కూటమి నాయకులు బళ్ల హరి బాబు, చింత ఉమామహేశ్వరరావు, జంపు శేఖర్, లింగాల చంటి మత్స వెంకటరమణ, ముద్ద వెంకటరమణ, వెలగాడ శ్రీనివాసరావు, వారాడ పారినాయుడు సరిపల్లి అచ్యుతరావు, చుక్కా శ్రీనివాసరావు, శివ్వాపు శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 15న సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహామృత్యుంజయహోమం

కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాశమం ఆధ్వర్యంలో ఈ నెల 15 ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బ్రహ్మశ్రీ బంకుపల్లి సురేష్ శర్మచే 121 హోమ కుండములలో అగ్ని ప్రతిష్టాపనతో 'మహా మృత్యుంజయ సంపుటిక రుద్ర హోమం' నిర్వహించబడునునని ఆశ్రమ వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహన్‌లు తెలిపారు. హోమంలో పాల్గొనే దంపతులు ముందుగా తమ గోత్ర నామాలు నమోదు చేసుకోవలసినదిగా కోరారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
బలగ బ్రాంచ్
డి.నెం. 2-1-15/2A, నవీన కాంప్లెక్స్, రిమ్స్ హాస్పిటల్ జంక్షన్, పాలకొండ రోడ్డు, బలగ, శ్రీకాకుళం-532001 (ఎపి). ఫోన్ : 08942-279792.

టు:
శ్రీమతి బలివాడ దివ్య, C/o జోయెల్ రాజ్‌కుమార పట్నాయక్ బలివాడ, ఫ్లాట్ నెం. 7, ఇంటి నెం. 217, శాంతినగర్, 4వ లైన్, ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ దగ్గర, శ్రీకాకుళం, ఎపి -532001.
డియర్ సర్/మేడమ్,

**విషయం: సర్ఫేసీ చట్టం, 2002 నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద నిర్దేశించిన 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసు.**

మీ అందరికీ తెలిసినట్లుగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా**, బలగ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా నేను సంబంధిత రుణ ఖాతాలలో క్రింద పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని కోరుతూ దిగువ తెలిపిన సంబంధిత ఋణగ్రహీత/తనఖాదారు మరియు హామీదారులకు దిగువ తేదీలో డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది.

తదనంతరం, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెల్లించవలసిన బకాయిని చెల్లించుటలో మీరు విఫలమైనందున బ్యాంక్ ఆఫ్ బరోడా తరుపున బలగ బ్రాంచ్ అధీకృత అధికారి గారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు తనఖా ఆస్తులను లాంఛనంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఆ స్వాధీనత నోటీసును SARFAESI చట్టం ప్రకారం దిగువ తెలిపిన తేదీలో **ప్రజాశక్తి** (తెలుగు) మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) దినపత్రికలలో ప్రచురించడమైనది.

కావున, సదరు చట్టం క్రింద రూపొందించిన నిబంధనల ప్రకారం, దిగువ వివరించిన తేది నాటికి చెల్లించవలిసిన మొత్తం బకాయిని చెల్లించి మీ తనఖా ఆస్తులను విడిపించుకోవల్సిందిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల ముందస్తు అమ్మకం నోటీసును మీకు జారీచేస్తున్నాము.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు చెల్లించవలిసిన బకాయి, వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలను కలిపి మొత్తమును చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| ఋణ సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత నోటీసు తేది | స్వాధీనత నోటీసును ప్రచురించిన తేది |
|---|---|---|---|
| బరోడా హోమ్ లోన్ కింద టర్మ్ లోన్ - LA110 HSG-LN-EI-NON-CAPITALISE స్కీమ్ A/c నెం: (75510600006373) | 04.11.2025 | 21.01.2026 | 24.01.2026 |

**తేది 31.10.2025 నాటికి చెల్లించవలిసిన మొత్తం మరియు మొత్తం చెల్లించేంతవరకు వడ్డీ మరియు ఛార్జీలు ఏమైనా ఉంటే అవి: రూ.38,48,282/-** + వసూలు చేయని వడ్డీ **రూ. 79,529.62/-** + వర్తించని వడ్డీ **రూ. 18,945.42/-** + వసూలు చక్ర వడ్డీ **రూ. 758/-** + చట్టపరమైన మరియు ఇతర చార్జీలతో కలిపి చెల్లించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

**షెడ్యూలు-ఎ:** శ్రీకాకుళం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు శ్రీకాకుళం మండలం మరియు జిల్లా, శ్రీకాకుళం మున్సిపల్ పరిధి, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ వార్డు, బలగ ఏరియా, భారతి నగర్ కాలనీ, యల్.పి.నెం. 128/1982, ఆర్.యస్.నెం. 236/1, సమీప డోర్ నెం. 1-3/6-15, టి.యస్.నెం. 408/1 ప్రకారం ప్లాట్ నెం. 48,49,52 & 53 నందు 1183.26 చ॥గ॥ల లేదా 989.72 చ॥మీ॥లలో (భౌతిక స్థలం ప్రకారం) విస్తీర్ణం. **మొత్తం స్థలం హద్దులు: తూర్పు:** రిజర్వ్ స్థలం, **దక్షిణం:** 60 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 47 & 51, **ఉత్తరం:** 30 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు.

**షెడ్యూలు-బి:** శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రార్ పరిధి, శ్రీకాకుళం మండలం మరియు జిల్లా, శ్రీకాకుళం టౌన్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్, బలగ ప్రాంతం, బలగ వార్డు, భారతినగర్ కాలనీ వద్ద ఆర్.యస్. నెం. 236/1, టి.యస్.నెం. 408/1 లో మొత్తం 1183.26 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 42.46 చ॥గ॥ లేదా 35.50 చ॥మీ॥ స్థలంతో "యస్.యస్. సంపత్ రెసిడెన్సి" లో స్టిల్ట్ ఫ్లోర్ లో 100 చ॥అ॥ కారు పార్కింగ్ మరియు ప్లింత్ ఏరియా విస్తీర్ణం 1065 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు బాల్కన్సీ) కలుపుకొని మూడువ అంతస్తులోని ఫ్లాట్ నెం. 403 కలదు. **మూడువ అంతస్తులోని ఫ్లాట్ నెం. 403 హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** శూన్యాకాశం తర్వాత ఫ్లాట్ నెం. 405, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం తర్వాత ఫ్లాట్ నెం. 402.

తేది : 07.02.2026 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: శ్రీకాకుళం — బ్యాంక్ ఆఫ్ బరోడా, బలగ బ్రాంచ్

